



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 203 వెల : 4 గురువారం 10 జూలై 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# నమిబియా పర్యటనలో మోడీ

- ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం



**న్యూఢిల్లీ, జులై 09:** నమిబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా మిరాబిలిస్' పురస్కారాన్ని నమిబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజే శారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ

మిగతావి 2లో

# దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం



**న్యూఢిల్లీ,జులై 09:** కేంద్ర ప్రభుత్వం కార్మి కులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త

మిగతావి 2లో



# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా..?

- నీటి వాటాలపై మీరేం చేశారో..మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే..మీ ఫామ్ హౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సిఎం కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్

**హైదరాబాద్,జూలై9:** తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ల రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా..

మిగతావి 2లో



# నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా...

- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్,జూలై9:** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి

మిగతావి 2లో

# పాఠశాల్లలో మధ్యాహ్న బోజనానికే కరువు

- విద్యార్థుల కడుపునింపడం గురించి ఆలోచించాలి
- విజన్ 2047 గురించి మాట్లాడుతూ..కాలక్షేపతం తగదు
- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,జూలై9:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శిం చారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి

మిగతావి 2లో



# గుజరాత్‌లో ఘోర ప్రమాదం

- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి..పలువురికి గాయాలు

**అహ్మదాబాద్,జూలై9:** గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉన్న 45 ఏళ్ల

మిగతావి 2లో

# శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..

- సాగర్ వైపు కృష్ణమ్మ ఉరకలు..!



**శ్రీశైలం,జూలై 9:** శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతున్నది. మూడు క్రస్ట్ గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 80,646 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు. జలాశయానికి బుధవారం జూరాల ప్రాజెక్టు విద్యుదోత్పత్తి

మిగతావి 2లో



# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు
- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

**హైదరాబాద్,జూలై9:** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు

మిగతావి 2లో

# కల్తీ కల్లు ఘటనలో మరొకరు మృతి

- ఐదుగురు నిర్వాహకుల అరెస్ట్
- మృతుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలన్న ఈటెల



**హైదరాబాద్,జూలై9:** కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, టి. శ్రీనివాస్ గౌడ్, టి.కుమార్ గౌడ్, తీగల రమేశ్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను పోలీసులు

మిగతావి 2లో




# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నమీబియా పర్యటనలో మోడీ

(మొదటి పేజీ తరువాయి)

నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

(మొదటి పేజీ తరువాయి)

బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపో యింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూత పడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి. తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణలలో ట్రేడ్ యూనియన్ల బంద్ ప్రభావం అంతగా కనిపించటం లేదు.

## గుజరాత్‌లో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి.తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని. నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

## శ్రీశైలానికి కొనసాగుతున్న వరద..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా 28,658 క్యూసెక్కులు, క్రస్ట్ గేట్ల ద్వారా 94,878 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 57,515 క్యూసెక్కుల వరద శ్రీశైలానికి వచ్చి చేరుతున్నది. సాయంత్రానికి 1,87,915 క్యూసెక్కుల వరద రిజర్వాయర్ చేరుతున్నట్లు డ్యామ్ అధికా రులు పేర్కొన్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడు గులు. ప్రస్తుతం 882.40 అడుగుల మేర నీరున్నది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం 201.1205 టీఎంసీల నిల్వ ఉన్నది. కుడి, ఎడమ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది. వీటి ద్వారా మరో 67,299 క్యూసెక్కులు సాగర్‌కు వెళ్లున్నది.

## కల్తీ కల్లు ఘటనలో మరొకరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు. కల్లు కాంపౌండ్‌లో మంగళవారం కల్తీ కల్లు తాగి 19 మంది అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందారు. బుధవారం గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) అనే వ్యక్తి మృతి చెందగా.. ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో స్వరూప అనే మహిళ ప్రాణాలు విడిచారు. అంత్యక్రియల కోసం ఆమె

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్లు తరలిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు-ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్‌ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా...

(మొదటి పేజీ తరువాయి)

నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

# పాఠశాల్లలో మధ్యాహ్న భోజనానికే కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి? విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 నెలల పాలనలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండి పడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కూడా అందించలేని దుస్థితికి ఈ ప్రభుత్వం చేరుకున్నది అని విమర్శించారు. మూడు నెలలుగా భోజన బిల్లులు చెల్లించకపోవడం వల్ల, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గొడ్డుకారం, నీళ్ల సాంబారే భావి భారత పౌరులకు భోజనం అయింది.రాష్ట్రవ్యాప్తంగా ఇదే దుస్థితి ఉన్నప్పటికీ పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని కోతలు కోసే రేవంత్ రెడ్డీ.. కనీసం విద్యార్థులకు ఒకపూట అన్నం పెట్టే పరిస్థితిలో కూడా లేవా? అని ప్రశ్నించారు. ఇంటిగ్రేటెడ్ స్కూలు, స్కిల్ యూనివర్సిటీ- అని మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు మాత్రం గడప కూడా దాటని పరిస్థితి. నీ నిర్లక్ష్యంతో ఒకవైపు గురుకులాల ఖ్యాతిని దిగజార్చావు.. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పోగొడుతున్నావు. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ డ్రాప్ అవుట్స్ తగ్గించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకానికి తూట్లు-పొడిచి మళ్ళీ విద్యార్థులను చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ ట్రిప్పులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలు, పొలిటికల్ డైవర్షన్లు బందు పెట్టి విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించండి. విద్యాశాఖపై సమీక్ష చేయండి. మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# సిగాచీ ఘటనలో ఆచూకీ లేని 8 మంది

(మొదటి పేజీ తరువాయి)

కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు పక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్



హైదరాబాద్,జూలై9: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అరెస్ట్ అయ్యారు. సన్‌రైజర్స్ హైదరాబాద్, హెచ్‌సీఏ వ్యవహారంలో సీఐడీ చర్యలు చేపట్టింది. జగన్మోహన్‌రావుతో పాటు మరో వ్యక్తిని సీఐడీ అరెస్టు చేసింది. ఐపీఎల్ టికెట్ల వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై విచారణ చేపట్టిన సీఐడీ అధికారులు.. తాజాగా ఇద్దరిని అరెస్ట్ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా ఇటీవల కేసు సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. గత ఐపీఎల్ సీజన్‌లో ఎస్ఆర్‌హెచ్-హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం చెలరేగింది. మ్యాచ్ టికెట్లు కేటాయించలేదంటూ కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ తాళం వేసింది. ఈ ఘటనతో ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్‌ను వీడిపోతామని హెచ్చరించింది. అధ్యక్షుడు జగన్మోహన్‌రావుపై ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం తీవ్ర ఆరోపణలే చేసింది. ఘటనపై గతంలో ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు ఒత్తిడి తీసుకువచ్చినట్లుగా విజిలెన్స్ విచారణలో తేలింది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురి చేశారని నిర్ధారణ అయ్యింది.వాస్తవానికి ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తీవ్రంగా వేధిస్తున్నాడని సన్‌రైజర్స్ మేనేజ్‌మెంట్ ఆరోపించింది. ఇలాగే చేస్తే తాము హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని హెచ్చరించింది. ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ అధికారులు, అధ్యక్షుడి నుంచి వేధింపులు తీవ్రమయ్యాయని.. ఇలాంటి ప్రవర్తనను సహించమని స్పష్టం చేసింది. ఇలాగే కొనసాగితే తాము వేదికను మార్చుకునేందుకు వెనుకాడబోమని.. ఉప్పల్ స్టేడియాన్ని హోం గ్రౌండ్‌గా ఎంచుకుని మ్యాచ్‌లు ఆడటం వారికి ఇష్టం లేనట్లుగా ఉందంటూ హెచ్‌సీఏ కోశాధికారికి లేఖ సైతం రాసింది. లిఖితపూర్వకంగా చెబితే హైదరాబాద్ నుంచి వెళ్లిపోతామని.. ఈ విషయంపై బీసీసీఐకి, తెలంగాణ ప్రభుత్వం, జట్టు యాజమాన్యానికి తెలుపనున్నట్లు చెప్పింది. గత 12 సంవత్సరాలుగా హెచ్‌సీఏతో కలిసి పని చేస్తున్నామని.. గత సీజన్ నుంచి మాత్రమే ఈ సమస్యలు, వేధింపులు ఎదుర్కొంటున్నట్లుగా పేర్కొంది. ప్రతి సీజన్‌లో 50 కాంప్లిమెంటరీ టికెట్లు (F12A బాక్స్)

# నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

- మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా




హైదరాబాద్,జూలై9: భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు- మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు- సూర్య తెలిపారు. కొంపల్లిలో డ్రగ్స్ అమ్ముతున్నట్లుగా సమాచారం రావడంతో అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# తెలంగాణలో రెండురోజులు వానలు..

హైదరాబాద్,జూలై9:తెలంగాణలో రాగల రెండు రోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జిల్లాల్లో అక్కడ్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.



## చదువు పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి : ఎమ్మెల్యే తలసాని

**అమీర్‌పేట, జూలై 9 :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాముఖ్యత నివ్వాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం అమీర్‌పేటలోని మున్సిపల్ గ్రౌండ్‌లో తలసాని యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ స్మారకార్థం బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు సచిన్ రాథోడ్ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీ వరకు నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి విద్యార్థులను ఉత్తేజ పరిచారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు క్రీడల పట్ల కూడా కొంత సమయం కేటాయించడంతో శారీరకంగా, మానసికంగా ఎంతో దృఢంగా తయారవుతారన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు ఏ క్రీడలపట్ల ఆసక్తి ఉందో గుర్తించి ప్రోత్సహించాలని



సూచించారు. తమ ప్రతిభను చాటేందుకు ఇలాంటి క్రీడాపోటీలను వేదికలుగా మార్చుకోవాలని చెప్పారు. గడిచిన 9 సంవత్సరాల నుండి క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న సచిన్, అతని బృందాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభినందించారు. సనత్ నగర్ నియోజకవర్గ స్థాయి ఇంటర్ కాలేజ్ లెవెల్ లో జరిగే ఈ పోటీలలో సుమారు 100 టీమ్ లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, శ్రీనివాస్ గౌడ్, బాబా గౌడ్, ప్రకాష్ గౌడ్, సచిన్, రాహుల్, పరమేష్, అబ్రహం, రాకేష్, అర్జున్ తదితరులు ఉన్నారు.

## బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ కన్వీనర్‌గా మొగులయ్య

**చౌటుప్పల్, జులై 09 :** బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల కన్వీనర్‌గా తంగడపల్లి గ్రామానికి చెందిన గట్టు మొగులయ్య ముదిరాజ్ ఎన్నికయ్యారు. మొగులయ్యకు బుధవారం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న నియామక పత్రం అందజేశారు.



ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, రాష్ట్ర సమన్వయ కర్త బంధారపు నరసయ్య గౌడ్, నియోజకవర్గ నాయకులు జెట్ట కృష్ణాకు మొగులయ్య కృతజ్ఞతలు తెలిపారు. బీసీ హక్కుల సాధన కోసం తనవంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

# వారిని ఉపేక్షించేది లేదు కల్తీ కల్లు వ్యవహారంపై మంత్రి జూపల్లి సీరియస్

**హైదరాబాద్:** నగరంలో కల్తీ కల్లు వ్యవహారం కలకలం రేపుతున్న సంగతి తెలిసిందే. కలుషితమైన కల్లు తాగి 19 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కాగా బాధితుల్లో ముగ్గురు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతున్న కల్లు బాధితులని మంత్రి జూపల్లి పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను నిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న 15 మంది పరిస్థితి నిలకడగా ఉందన్నారు.ఘటనకు కారణమైన కల్లు కాంపౌండ్‌లు సీజ్ చేశామని, కల్లు కాంపౌండ్ నిర్వాహకులను అరెస్టు చేశామని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో దీనికి కారణమైన వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. కల్లు శాంపిల్‌ను కెమికల్ టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపినట్లు వ్యాఖ్యానించారు. ఎక్సైజ్ శాఖ



పరంగా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అసలేం జరిగిందంటే.. కూకట్‌పల్లి ప్రాంతంలో 19 మంది గత ఆదివారం కల్లు తాగారు. అయితే, మరుసటి ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరిగా అస్వస్థతకు గురయ్యారు. తీవ్రమైన వాంతులు, విరేచనాలతో ఇబ్బంది పడ్డారు. దీంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన బాధితులను ఆసుపత్రికి తరలించారు. నిమ్స్ లో 15 మంది చికిత్స పొందుతుండగా, గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. అంతేకాకుండా మరో వ్యక్తి ఇంట్లోనే మృతి చెందారు. మృతులు తులసిరామ్ (47), బొజ్జయ్య (55), నారాయణమ్మ (65)గా గుర్తించారు. మృతులంతా హెచ్‌ఎంటీ హిల్స్ సాయిచరణ్‌కాలనీకి చెందినవారిగా అధికారులు తెలిపారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలి : డీఈ మల్లికార్జున్

**చౌటుప్పల్, జులై 09 :** విద్యుత్ ఉద్యోగులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలని విద్యుత్ శాఖ డివిజన్ ఇంజినీర్ డీఎస్ మల్లికార్జున్ అన్నారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విద్యుత్ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర విద్యుత్ కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్




డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రైవేట్ సంస్థలు విద్యుత్ సంస్థలను నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ఈ విధానంతో గతంలో ఒడిశా రాష్ట్రంలో జరిగిన పరిణమాలను ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం ప్రతిఒక్కరూ కలిసి పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యుత్ సంఘాల ప్రతినిధులు గంగుల సోమేశ్వర్ రెడ్డి, బోయ మల్లేశ్, జె.నర్సింహ్మా, విజయ్‌కుమార్, పి.తిరుమలయ్య, మీర్జా షకీల్ బేగం, సురేందర్ రెడ్డి, అశోక్, అక్బర్, సంతోష్ రెడ్డి, కృష్ణారెడ్డి, సురేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలందించాలి



**ఝరాసంగం, జూలై 9 :** జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఝరాసంగం కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మండల అధ్యక్షుడు వెంకటేశం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.ఎమ్మెల్యే మాణిక్ రావు నిండు నూరేళ్లు చల్లగా, ఆయురారోగ్యాలతో ఉండి నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలందించాలని కోరుతూ ఆయన పేరుతో ప్రత్యేక పూజలతో స్వామి వారికి అభిషేకం, మంగళహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అవరణలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని చర్చి ఆవరణలో మొక్కలు నాటి నీరు పోసి హరితహారానికి మద్దతుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ అధ్యక్షుడు తట్టు నారాయణ, మొగుడంపల్లి అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, కేతకీ మాజీ ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, ఝరాసంగం పట్టణ అధ్యక్షుడు ఎజాజ్ బాబా, నాయకులు సంగమేష్ పటేల్, బసవరాజు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, మాణిక్యం యాదవ్, దేవిపుత్ర, బాబుమియా, అశోక్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోదీ

**చండూరు, జులై 09 :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మికుల హక్కుల జోలికొస్తే ఖబర్దార్ మోదీ అని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో అఖిల భారత సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ, బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో చండూర్ మార్కెట్ యార్డ్ నుండి చండూరు చౌరస్తా వరకు ర్యాలీ తీసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రజల కష్టార్జితంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పవద్దన్నారు. కార్మికులు 10 గంటలు పని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ జారీ చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకునేందుకు పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు ఆయన ఈ




సందర్భంగా పిలుపునిచ్చారు. బీఆర్టీయూ చండూర్ పట్టణాధ్యక్షుడు చొప్పరి దశరథ మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ, సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, గ్రామ పంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి శంకర్, పుష్పలత, నాగిల్ల లక్ష్మయ్య, కృష్ణయ్య, యాదయ్య, భిక్షమయ్య, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు కత్తుల సైదులు, బిపంగి నాగరాజు, ఇరిగి యాదగిరి, నల్లగంటి లింగస్వామి, కళమ్మ, రేణుక, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, నాగమణి, వీఓఏల చండూరు మండల అధ్యక్షుడు యాదయ్య, హోల్యా, హమాలీ యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, నాగరాజు, నాగేశ్, బీఆర్టీయూ నాయకులు మల్లేశం, వెంకటేశం, జిట్టగోని యాదయ్య, శేఖర్ రెడ్డి, పరమేశ్, యాదయ్య, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు నకరికంటి భిక్షమయ్య, టి.యాదయ్య, అంజయ్య, ఏ.రాములు, నక్కపోతు లింగయ్య పాల్గొన్నారు.

## జినపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి

**బిజినపల్లి, జూలై 9:** సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని, అదేవిధంగా వాటిని చేసిన వారిని త్వరగా గుర్తించవచ్చని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో వడ్డేమాన్ గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి ఆర్థిక సాయంతో పోలీస్ శాఖ నూతనంగా ఏర్పాటు



చేసిన సీసీ కెమెరాల వ్యవస్థను బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల శాంతియుత జీవనానికి పోలీసు శాఖ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక వనరులు సమకూర్చేందుకు తాను కూడా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ప్రజల సురక్షిత జీవనానికి పోలీస్ శాఖ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సీసీ కెమెరాలు భద్రతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కెమెరాలు నేరాలపై పర్యవేక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజల భద్రతకు ఇది ఒక నూతన అడుగు లాంటిదన్నారు. ప్రస్తుతం మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు మహిళల రక్షణకు ఒక శక్తివంతమైన ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు. ట్రాఫిక్ జాం, రోడ్డుప్రమాదాలను తగ్గించడంలో కూడా ఈ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి.కెమెరాలు ఉండటంతో నేరస్తుల్లో భయం, ప్రజల్లో భద్రత పట్ల భరోసా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామం, మండల కేంద్రంలో కూడా సీసీ నెట్‌వర్క్‌ను విస్తరించాలన్నది తమ లక్ష్యం అని పేర్కొన్నారు.

# ఒవైసీ ఫాతిమా కాలేజీపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్లారిటీ

హైదరాబాద్: పాతబస్తీలోని సూరం చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఫాతిమా కాలేజీని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నిర్మించారు. అయితే ఈ కాలేజీని ఎందుకు కూల్చడం లేదని ప్రతిపక్షాలు హైడ్రా అధికారులని ప్రశ్నిస్తున్నారు. సామాన్యులకు ఒక న్యాయం, ఒవైసీకి ఒక న్యాయమా? అంటూ నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ఫాతిమా కాలేజీ గురించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. ఈ కాలేజీని ఎందుకు కూల్చివేయడం లేదనే దానిపై క్లారిటీ ఇచ్చారు ఏవీ రంగనాథ్.ఒవైసీ కాలేజీని ఎందుకు కూల్చివేయడం లేదని ఇప్పుడు అందరూ తమని అడుగుతున్నారని ఏవీ రంగనాథ్ అన్నారు. ఈ కాలేజీ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించినందున గతేడాది సెప్టెంబర్‌లో తొలగించే ప్రయత్నం చేశామని గుర్తుచేశారు. కానీ పేద ముస్లిం మహిళల కోసం కేజీ నుంచి పీజీ వరకు ఈ కాలేజీ నడుస్తోందని చెప్పుకొచ్చారు. అలాగే ఈ కాలేజీలో ఎలాంటి ఫీజులు వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. ఈ కాలేజీలో 10,000 మందికి పైగా బాలికల నుంచి యువతుల వరకు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పుకొచ్చారు. పేద ముస్లిం మహిళలను వెనుక బాటుతనం



నుంచి ఒవైసీ కాలేజీ విముక్తి కల్పిస్తోందని అన్నారు. పేదల కోసం పనిచేస్తున్న కాలేజీ కావడంతోనే దానిపై చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఎంఐఎం నాయకుల ఆస్తుల వ్యవహారంలో కఠినంగానే వ్యవహరిస్తున్నామని స్పష్టం చేశారు ఏవీ రంగనాథ్. ఎంఐఎం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కబ్జా చేసిన భారీ నిర్మాణాలను కూల్చివేశామని ఏవీ రంగనాథ్ తేల్చిచెప్పారు. 25 ఎకరాల సరస్సును ఫ్లాట్‌గా మార్చిన ఒవైసీ కుటుంబానికి చెందిన సన్నిహితుడు కట్టడాలను కూడా కూల్చివేశామని గుర్తుచేశారు. మజ్లిస్ నాయకుల నుంచి దాదాపు రూ. 1,000 కోట్ల ఆస్తులను ఇప్పటికే రికవరీ చేసుకున్నామని వెల్లడించారు.స్థలాన్ని స్వాధీన పరుచుకున్నామని తెలిపారు. సామాజిక కారణాలతోనే ఫాతిమా కాలేజీ కూల్చివేతను నిలిపివేశామని వివరించారు. సామాజిక స్పృహతో ఈ కాలేజీ నడుస్తోందని.. అందుకే కూల్చివేయడానికి కాస్త ఆలోచిస్తున్నామని ఏవీ రంగనాథ్ పేర్కొన్నారు.

## విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు, సంఘాల నేతల ఆందోళన




**కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 9:** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌ను ప్రైవేటీకరణను నిరసిస్తూ కేపీహెచ్‌బీ కాలనీలోని కూకట్‌పల్లి, కొండాపూర్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మేడ్చల్, సైబర్ సిటీ పరిధిలోని విద్యుత్ ఉద్యోగులు, అన్ని రకాల యూనియన్లు, అసోసియేషన్లు కలసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్‌ను ప్రైవేటీకరణ చేయడం వల్ల ఉద్యోగులతోపాటు ప్రజలకు, రైతులకు ఎంతో నష్టం కలుగుతుందన్నారు. సామాన్య ప్రజలకు విద్యుత్ అందని వస్తువుగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో ఉద్యోగులు ఆందోళన బాట పట్టాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘాల నేతలు జి హరికృష్ణ, రామ్మోహన్, వీరేశలింగం, రాజ మల్లేష్, కోటేశ్వరరావు, యాదయ్య, బషీర్, శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణి, చైతన్య తదితరులు ఉన్నారు.

## గూడులేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి వాకిటి శ్రీహరి



**ఊట్కూర్ :** మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అందులో భాగంగానే గూడు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ బిల్డింగ్‌ను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ప్రతి నిరుపేద మహిళ కుటుంబానికి ఉచిత విద్యుత్, పెట్రోల్ పంపు, మహిళా క్యాంటీన్లను ప్రభుత్వం ఏర్పాటు చేయించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీలను అమలు చేసిందని, వచ్చే నెలలో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు వెంటనే ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. వారం రోజుల్లో బిల్లులు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.జాబితాలో పేర్లు లేని వారు నిరాశ చెందవద్దని రెండో విడతలో అర్హులై ఉండి ఇల్లు రానివారికి ఇండ్లు మంజూరి చేపడతామని అన్నారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రం నుంచి నారాయణపేట జిల్లా కేంద్రానికి రూ. 153 కోట్ల ప్రతిపాదనతో ఫోర్ లైన్ నిర్మాణానికి నిధులు మంజూరీ చేయించామన్నారు. మండల కేంద్రంలో యువత ఆటలు ఆడేందుకు ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తే రూ. 1 కోటితో గ్రౌండ్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, హౌసింగ్ డీటీ శంకర్, తహసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు సూర్య ప్రకాష్ రెడ్డి, మణెమ్మ, కాంగ్రెస్ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, బస్వరాజు గౌడ్, దుర్గం శ్రీనివాసులు, ధర్మరాజు, ఎల్కోటి నారాయణ రెడ్డి, కథలప్ప మహేశ్వర్ రెడ్డి, లింగం, శంకర్, మోహన్ రెడ్డి, జగదీష్ గౌడ్, శివ రామరాజు, సత్య నారాయణ రెడ్డి, నాగి రెడ్డి, భీమ కవి, మహమ్మద్ కుర్షీద్, బషీర్ అహ్మద్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ అనుమతి పునరుద్ధరణ




**హైదరాబాద్, జూలై 9:** ఇటీవల రాష్ట్రంలోని 26 మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు సరిగా లేవని జాతీయ వైద్య మండలి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే 2025-26 విద్యా సంవత్సరానికి గాను అన్ని మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ పర్మిషన్ ను రెన్యువల్ చేసింది. గతేడాది ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో లోపాలు గుర్తించిన ఎన్ఎంసీ జరిమానాలు విధించగా ఈ ఏడాది ఎలాంటి జరిమానా లు లేకుండానే అనుమతులను పునరుద్ధరించింది.గత నెల 18న ఢిల్లీలోని ఎన్ఎంసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి, డీఎంఈలు రాష్ట్రంలోని వైద్య కళాశాలలో నెలకొన్న సమస్యలను నాలుగు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో నాలుగు నెలల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశిస్తూ ఎన్ఎంసీ వైద్య కళాశాలల అనుమతులను పునరుద్ధరించింది.

# కొనసాగుతున్న అమర్‌నాథ్ యాత్ర

## తొలి ఆరు రోజుల్లోనే లక్ష మందికిపైగా దర్శనం



**అమర్‌నాథ్** యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. ఈ యాత్ర ప్రారంభమైన కేవలం ఆరు రోజుల వ్యవధిలోనే లక్షకు పైగా భక్తులు మంచులింగాన్ని దర్శించుకున్నారు. జులై 2న యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జులై 8వ తేదీ వరకూ 1.11 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.మరోవైపు బుధవారం ఉదయం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి 7,579 మంది భక్తులతో కూడిన మరో బ్యాచ్ అమర్‌నాథ్ గుహలకు బయల్దేరి వెళ్లింది. వీరిలో 3,031 మంది బాల్తాల్ బేస్ క్యాంప్‌కు, 4,548 మంది పహల్గామ్ బేస్ క్యాంప్‌కు ప్రత్యేక భద్రతా కాన్వాయ్‌ల మధ్య తరలివెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది జులై 2న ప్రారంభమైన ఈ యాత్ర 38 రోజులపాటు సాగనుంది. ఆగస్టు 9న శ్రావణ పూర్ణిమ రోజున ముగియనుంది.పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో అమర్‌నాథ్ యాత్రకు జమ్ము ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగానే యాత్ర మార్గంలో నో ఫ్లైయింగ్ జోన్‌గా ప్రకటించింది. దీంతో యాత్రికులు దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాం, ఉత్తర కశ్మీర్‌లోని బాల్తాల్ మార్గం నుంచి కాలినడకన, లేదా పోనీల సాయంతో మంచు లింగం వద్దకు చేరుకుంటున్నారు. ఈ ఏడాది దాదాపు 5 లక్షల మందికిపైగా భక్తులు మంచు లింగాన్ని దర్శించుకోనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఉద్యానవనంలో స్వామి వారి పూల మొక్కలు పెంపకం

## మల్లన్నక్షేత్రం వన మహోత్సవంలో ఆలయ ఈవో



**చేర్యాల, జూలై 9 :** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో బుధవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ఈవో ఎస్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజీవ్ రహదారిని ఆనుకుని ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయ భూముల్లో స్వాగత తోరణం వద్ద 500 మొక్కలు నాటి ఉద్యానవనం ఏర్పాటుకు ఆలయ ఈవో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ.. స్వామివారి రోజువారి పూజలకు సంబంధించిన పువ్వుల మొక్కలను సైతం ఉద్యానవనంలో పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ దివ్య, ఎంపీడీవో శ్రీనివాసవర్మ, ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేంద ర్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారుల సంఘం అధ్యక్షుడు బొద్దుల కనకయ్య, ఆలయ స్థానాచార్యుడు పి.మల్లయ్య,హనుమాన్ దేవాలయ పూజారి మధుసూదన్‌శర్మ,పాలక మండలి సభ్యులు, ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలన సభ అట్టర్ ప్లాప్



**మహబూబాబాద్ :** నిన్న మహబూబాబాద్ నియోజకవర్గంలో జరిగిన కాంగ్రెస్ ప్రజా పాలన సభ అట్టర్ ప్లాప్ అయింది. ఆరుగురు మంత్రులు వచ్చి ఆర్భాటం చేశారు తప్పా అభివృద్ధికి కోసం చేసింది ఏమీ లేదని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ సభలో బీఆర్ఎస్ నేతలపై విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి మీద చర్చకు కాంగ్రెస్ నాయకులు సిద్ధమా? అని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరు నెలల కింద కురవి మండలం వద్ద శంకుస్థాపన చేసిన పని ఇంకా ప్రారంభం కూడా కాలేదన్నారు. చెరువుల్లో చుక్క నీరు లేక కట్టలు తెగి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.భట్టి విక్రమార్క తన స్థాయిని మించి మాట్లాడుతున్నాడు. పంచెలు కట్టినంత మాత్రాన రైతులు అవుతారా? అని నిలాదీశారు. ఇందిరమ్మ ఇండ్లకు ఒక్క రూపాయి అయిన చెల్లించారా.. భూభారతి ద్వారా ఒక్క ఎకరం భూమి సమస్య అయిన పరిష్కారం చేసావా అని మంత్రి పొగుంలేటిని నిలదీశారు. మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ చేసిన దాంట్లో10 శాతం అయినా అభివృద్ధి పనులు చేయాలని సవాల్ విసిరారు. ఒక్క మహిళ అయినా కాంగ్రెస్ 18 నెలల పాలనలో కోటీశ్వరురాలు అయ్యిందా? ఒక్కసారి మంత్రి సీతక్క ఆ మహిళను చూపెట్టాలన్నారు. సీతక్క మంత్రి స్థాయిలో ఉండి శాపనార్థాలు పెడుతుంది, నెత్తిన మూటలు మోసి ప్రజలను మోసం చేస్తున్నావు అని విమర్శించారు.

# సార్వత్రిక సమ్మెలో మధిర ఆర్టీసీ డిపో కార్మికులు



**మధిర, జులై 09 :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ బుధవారం దేశ వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికులు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మధిర డిపో ఆర్టీసీ కార్మికులు తమ విధులను బహిష్కరించి డిపో ఎదుట చేపట్టిన సమ్మెలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిమ్మినేని రామారావు, సీపీఐ మధిర పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. కార్మికులకు ప్రయోజనమయ్యే చట్టాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధిర డిపో జేఏసీ నాయకులు అరుణకుమారి, పద్మావతి, రామచంద్రారావు, గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, కాలేశా, లెనిన్, శ్రీనివాసరావు, కొండయ్య, హనుమంతరావు, ప్రసాద్, సత్యనారాయణ, హరికృష్ణ, దేవదానం, నాగరాజు, కృష్ణ, వెంకన్న, నాగమల్లేశ్వరి, సరస్వతి, రాధిక, రాణి, శివమ్మ, సుజాత, నసీమా, అనిత పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కల్తీ కల్లు కల్లోలం

## 15 మందికి అస్వస్థత ఒకరి మృతి



**హైదరాబాద్** లో సంచలనం రేపిన కల్తీ కల్లు ఘటనలో ఒకరు మృతి చెందారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం? అనే వ్యక్తి మృతి చెందారు. కేపీహెచ్?బీ, శాతవాహననగర్, ఎల్లమ్మబండతో పాటు పలు ప్రాంతాల్లో కల్లుతాగిన 15మంది తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. మెరుగైన వైద్యం అందించేందుకు 12 మందిని నిమ్స్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. నాలుగు కల్లు దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లుగా తెలిపిన ఎక్సైజ్ అదనపు కమిషనర్ ఖురేషి, ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు వెల్లడించారు.15 మందికి అస్వస్థత : హైదరాబాద్‌లో కల్తీకల్లు మరోసారిపంజా విసిరింది. కూకట్‌పల్లిలో కల్తీ కల్లు తాగి 15 మంది అస్వస్థతకు గురయ్యారు. 15 మందిలో 11 మంది పురుషులు, నలుగురు మహిళలున్నారు. వీరంతా ఆదివారం ఉదయం కల్లు సేవించారు. ఆ రోజు బ్బాగానే ఉన్నా సోమవారం ఉదయంనుంచి క్రమంగా బీపీలో హెచ్చుతగ్గులు, స్పృహకోల్పోవడం, విరోచనాలు, వాంతులతో అచేతనంగా మారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి రిని హైదర్‌గూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. వచ్చిన వారంతా కల్లు తాగటం వల్లే అస్వస్థతకు గురైనట్లు తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది పోలీసులకి సమాచారం అందించారు. పోలీసులు, వైద్యారోగ్య సిబ్బంది ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు.బాధితులంతా హైదర్‌నగర్, ఎల్లమ్మబండ, తదితర ప్రాంతాలకు చెందినవారని అధికారులు గుర్తించారు. వీరిలో పరిస్థితి విషమంగా ఉన్న ఓ బాధితుడికి వెంటిలెటర్ మీద చికిత్స అందిస్తున్నారు. మొదట 12 మందికి ఐసీయూలో, ముగ్గురికి సాధారణ వార్డులో చికిత్స అందజేశారు. అనంతరం 12 మందిని మెరుగైన వైద్యం కోసం నిమ్స్‌కు తరలించారుబాధితులతో మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే : ఒకేసారి 15 మంది కల్తీ కల్లుతో అస్వస్థతకు గురవడంతో కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు అధికారులతో కలిసి ఆసుపత్రికి వెళ్లి బాధితులతో మాట్లాడారు. బాధితులకు ఆదివారం నుంచి మూత్రం రాకపోవడం వల్ల ఆప్రభావం కిడ్నీలపై పడి శరీరాల్లో క్రియాటిన్? స్థాయి పెరుగుతున్నట్లు వైద్యులు వివరించారు. అబ్కారీశాఖ నిర్లక్ష్యం మూలంగానే 15మంది ఆసుపత్రి పాలయ్యారని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలులు డిమాండ్ చేశారు.కల్తీ కల్లు వ్యవహారంపై ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు దర్యాప్తు చేపట్టారు. 4కల్లు దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అదనపు కమిషనర్ ఖురేషి తెలిపారు. గత 3 రోజుల నుంచి కల్లు తాగినవారే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారి స్తున్నట్లు చెప్పారు. బాధితుల్లో ఒకరి పరిస్థితి మినహా అందరి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు మేడ్చల్ జిల్లా డీహెచ్?ఎంవో వెల్లడించారు."వాంతులు విరోచనాలతో ప్రైవేట్? హాస్పిటల్?లో 13 మంది అడ్మిట్? అయ్యారని సమాచారం మాకు వచ్చింది. వారి పరిస్థితి ఇబ్బందికరంగానే ఉందని తెలిసింది. ఈ పరిస్థితినే హైపోవో ల్యుమిక్? స్టాక్? అంటాం. ఉంది. మిగతా తొమ్మిది మంది కల్లు తాగారని వైద్య పరీక్షల్లో తేలింది. కూకట్?పల్లి ఏరియాలోని ఆరు నుంచి ఏడు దుకాణాలలో వారు కల్తీ సేవించినట్లుగా సమాచారం"-డీహెచ్?ఎంవో, మేడ్చల్?నిత్యం కల్తీ కల్లు తాగి ఎవరో ఒకరు అనారోగ్యాల బారిన పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కల్లుకంపౌండ్‌లు తీసేయాలని ధర్నాలు చేసినా ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు. కల్లు కల్తీ చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నా అబ్కారీ అధికారులు చూసిచూడనట్లుగా వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత వ్యవహారంతోనైనా మేలుకుని నిబంధనలు పాటించని కల్లు కంపౌండ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జూలై 16న కేరళ నర్సును ఉరి తీయనున్న యెమెన్



**న్యూఢిల్లీ:** కేరళకు చెందిన నర్సు నిమిషా ప్రియాకు.. ఈ నెల 16వ తేదీన యెమెన్‌లో మరణశిక్షను అమలు చేసే అవకాశాలు ఉన్నాయి. యమెన్ దేశస్థుడిని హత్య చేసిన కేసులో ఆమెకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. కేరళలోని పాల్కాడ్ సమీపంలో ఉన్న కొల్లెంగోడే పట్టణానికి చెందిన ఆమెకు గత ఏడాది డిసెంబర్ 30వ తేదీన యెమెన్ దేశాధ్యక్షుడు మరణశిక్షను ఖరారు చేశారు. నిమిషా ప్రియాకు భర్త, కూతురు ఉన్నారు. తొలుత ఆమె యూఏఈలో నర్సుగా పనిచేశారు. ఆ తర్వాత 2011లో యెమెన్‌కు ఆమె వలస వెళ్లింది. అక్కడ యెమెన్ జాతీయుడు తలాల్ అబ్దో మహదితో పరిచయం ఏర్పడింది.ఆర్థిక కష్టాల నేపథ్యంలో 2014లో ప్రియా భర్త, ఆమె కూతురు ఇండియాకు తిరిగి వచ్చేశారు. ఆ ఏడాదిలోనే యెమెన్‌లో తీవ్ర స్థాయిలో సివిల్ వార్ మొదలైంది. దీంతో కొత్త వీసా రూల్స్ వల్ల కుటుంబసభ్యులు మళ్లీ రాలేకపోయారు. స్థానిక భాగస్వామ్యులతో కలిసి వ్యాపారం చేసే అవకాశం యెమెన్‌లో ఉంది. ఈ నేపథ్యంలో మహదితో కలిసి ప్రియా రాజధాని సనాలో క్లినిక్‌ను ఏర్పాటు చేసింది. కొన్నాళ్ల తర్వాత డబ్బు కోసం మహది వేధింపులు మొదలు పెట్టాడు. ఆమె పాస్‌పోర్టును సీజ్ చేశాడు. అతని వేధింపులను ఆమె తట్టుకోలేకపోయింది. 2018లో ట్రయల్ కోర్టు ప్రియాను దోషిగా తేల్చింది. ఓ వ్యక్తి సాయంతో మహదిని ప్రియా హత్య చేసినట్లు కోర్టులో రుజువు చేశారు. దీంతో ఆమెకు మరణశిక్ష విధించారు. ప్రియను రక్షించుకునేందుకు ఆమె పేరెంట్స్ ప్రయత్నించారు. యెమెన్ చట్టాల ప్రకారం ఒకవేళ బాధిత కుటుంబం క్షమాభిక్షకు అంగీకరిస్తే అప్పుడు మరణశిక్షను రద్దు చేసే అవకాశం ఉంటుంది. డబ్బు మార్పిడి ద్వారా ఆ శిక్షను నిలిపివేయవచ్చు.

# కాంగ్రెస్ సర్కారు మోసాలను గడప గడపకు ప్రచారం చేయాలి



**చేర్యాల, జూలై 9 :** అధికారం కోసం 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలకు కాంగ్రెస్ సర్కారు చేస్తున్న మోసాలను గడగడపకు బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, మాజీ ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం కోరారు.స్థానిక సంస్థల సన్నాహాక సమావేశాల్లో భాగంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కొత్త దొమ్మాట, దొమ్మాట, గుర్జకుంట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా గ్రామ స్థాయి కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేయాలన్నారు.ఐక్యంగా లేకపోతే అధికార పార్టీకి లాభం ..కార్యకర్తలు అభ్యర్థుల విజయం కోసం సైనికుల వలే పని చేయాలని, ఐక్యంగా లేకపోతే అధికార పార్టీకి లాభం చేకూరుత ుందన్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో అందరూ కలిసి నిర్ణయం తీసుకోవాలని, ఒకే తాటిపై నిలబడి అధికార పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా ముందుకుసాగాలన్నారు బీఆర్ఎస్ .ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ చేర్యాల టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, యూత్ ఇన్‌చార్జ్ శివగారి అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు భాస్కర్, బొమ్మగాని బాలరాజు, చంద్రం, మాజీ సర్పంచులు మమత రాంరెడ్డి, సొంటి రెక్కల భిక్షపతి, మాజీ ఎంపీటీసీ ము చ్చెంతల చుక్కారెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రాజేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తాండ్ర సాగర్, బీరెడ్డి ఇన్నారెడ్డి, బూర గోని తిరుపతిగౌడ్, ఎర్రోల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 62 ఏళ్ల వయసులో ఐసెట్ పరీక్షరాసి 178వ ర్యాంకు



**హైదరాబాద్, జులై 9:** ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఐసెట్ 2025 ఫలితాలు జులై 7న విడుదలైన సంగతి తెలిసిందే. అయితే ఈసారి ఫలితాల్లో విద్యార్థులతోపాటు ఓ పెద్దాయనకు అదీ 60 ఏళ్లు పైబడిన వ్యక్తికి ఏకంగా 178వ ర్యాంకు వచ్చింది. దీంతో ఈ విషయం కాస్తా టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఆయనెవరో.. ఆయన నేపథ్యం ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..ఆదిలాబాద్‌లోని టీచర్స్‌కాలనీలో రావుల సూర్యనారాయణ అనే 65 ఏళ్ల వ్యక్తి నివాసం ఉంటున్నారు. ఆయన భార్య సునీత. వీరికి ఇద్దరు కుమారులు. ఆయన ఎల్ఐసీలో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్‌గా స్వచ్ఛంద రిటైర్‌మెంట్ తీసుకున్నారు. ఆమె ప్రభుత్వ టీచర్. పెద్ద కుమారుడు శశాంక్ మహారాష్ట్రలోని పర్భణీలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. చిన్నకుమారుడు శరణ్ ఎంబీబీఎస్ చదువుతున్నాడు. అంతా సవ్యంగా జరుగుతున్న సమయంలో విధి ఆ కుటుంబంపై పగబట్టింది. ఎంబీబీఎస్ అభ్యసిస్తున్న చిన్న కుమారుడు అనారోగ్యంతో హఠాత్తుగా చనిపోయాడు. 2020లో కరోనా మహమ్మారి భార్యను తీసుకుపోయింది. ఒకేసారి భార్య, కుమారుడు దైరమవడంతో మానసికంగా కుంగిపోయాడు. దీని నుంచి బయటపడటానికి మహారాష్ట్రలోని పెద్ద కుమారుడి వద్దకు వెళ్లారు.ఇంతలో పరీక్షలు సరిగా రాయలేకపోయామని, పోటీ పరీక్షల్లో జాబ్ దక్కలేదని ఎందరో యువత ఆత్మహత్యలు చేసుకుంటున్న వార్తలు నిత్యం కోకొల్లలుగా రావడం చూసి ఆయన్ని చలించిపోయాడు. యువతకు ప్రాణాల విలువను తెలియజెప్పాలని, వారిలో ప్రోత్సాహం కలిగించాలని ఎలాంటి వయోపరిమితిలేని ఐసెట్ పరీక్ష రాసేందుకు సిద్ధపడ్డారు. గతేడాది పరీక్ష రాయగా 1,828 ర్యాంకు వచ్చింది. ఈ ఏడాది మరోమారు రాయడంతో ఏకంగా 178 ర్యాంకు వచ్చింది. చిన్న పరాజయానికే భయపడి తనువు చాలిస్తున్న యువతను చూస్తుంటే తన మనసు తల్లడిల్లిపోయిందని, అలాంటి వారిలో ఏఒక్కరైనా తనను స్ఫూర్తిగా తీసుకుంటారేమోననే చిన్న ఆశతోనే ఐసెట్ పరీక్ష రాసినట్లు ఆయన చెప్పారు. తాను ఐసెట్‌కు 3 నెలలు మాత్రమే సన్నద్ధమయ్యానని, రోజూ 3 నుంచి 4 గంటలు యూట్యూబ్ సాయంతో పాత ప్రశ్నపత్రాలను ప్రాక్టీస్ చేశానని, నోట్సు కూడా తయారు చేసుకున్నా తన ప్రిపరేషన్ ప్లాన్ వివరించారు. ఈ పెద్దాయన ప్రయత్నం నిజంగా అభినందనీయం. యువత తొందరపాటు నిర్ణయాలతో చేజేతులా జీవితాలను నాశనం చేసుకోవడం ఇకనైనా చాలించి.. సూర్యనారాయణ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలి. నిత్యకృషితో అనుకున్నది సాధించడం తథ్యం.

# హైదరాబాద్ పబ్‌లలో భారీగా డ్రగ్స్ దందా



**హైదరాబాద్:** భాగ్యనగరంలో ఈగల్ టీం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. ఈ సందర్భంగా మీడియాకి ఈగల్ టీం అధికారులు వివరాలు వెల్లడించారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు ఈగల్ టీం అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు గుర్తించారు ఈగల్ టీం అధికారులు.సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు కనుక్కున్నారు. వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానులపైన పోలీసులు కేసు నమోదు చేశారు. క్వాక్ రాజాశేఖర, కోరా పబ్ పృథ్వీ వీరమాచినేని, బ్రాడ్ వే ఓనర్ రోహిత్ మాదిశెట్టిలపై కేసు యజమానులతో కలిసి పార్టీలు నిర్వహించినట్లు మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పేర్కొన్నారు. ములుగులోని రిసార్ట్‌లోకి ఫ్రెండ్స్‌ని పిలిచి పార్టీలు ఇచ్చినట్లు సూర్య తెలిపారు. ఈగల్ టీం అధికారులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఢిల్లీ నుంచి వచ్చిన మహిళ చెప్పుల మాటున డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. లేడీస్ హై హీల్స్ చెప్పుల లోపల డ్రగ్స్ పెట్టి మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యకు నైజీరియన్స్ పార్సిల్ చేశారు. ఢిల్లీకి చెందిన నిక్కి, జెర్రీ నైజీరియన్‌లు కలిసి సూర్యకు డ్రగ్స్ పంపించినట్లు ఈగల్ టీం అధికారులు గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్స్ యజమాని సూర్య అతని మిత్రుడు హర్షలను అరెస్టు చేసి ఈగల్ టీం అధికారులు విచారణ జరుపుతున్నారు.

# హైదరాబాద్ లో మరో 14 కొత్త మెట్రో రైళ్లు - 2027 నాటికి పూర్తిగా సిద్ధం

**హైదరాబాద్** 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎల్? అండ్? టీ హైదరాబాద్? మెట్రో రైల్? కార్పొరేషన్? 14 రైళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మిగతా వాటిని 2027 నాటికి దశల వారీగా పూర్తి చేయడానికి షెడ్యూల్? సిద్ధం చేసింది. ఇప్పటికే మెట్రో రైళ్లు పది లక్షల కిలోమీటర్లు తిరిగిన వాటిని పూర్తి స్థాయిలో మరమ్మతులు చేస్తున్నారు.ఈ మహానగరంలో 57 రైళ్లు ప్రయాణికులకు నిత్యం సేవలు అందిస్తున్నాయి. హైదరాబాద్?కు 2015లో దక్షిణ కొరియా నుంచి మెట్రో కోచ్?లు వచ్చాయి. ఇటీవల పదేళ్లు దాటాయి. మొదటి హైదరాబాద్?లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయి. కానీ ప్రస్తుతం మూడు మార్గాల్లో 69.2 కి.మీ దూరంలో నిత్యం 1000కి పైగా ట్రిప్పులు, 25 వేల కిలోమీటర్లు తిరుగుతున్నాయి.కొవిడ్? సమయంలో మూతపడిన ఆరేడు నెలలు మినహా గత ఏడేళ్లుగా ఒక్కో మెట్రోరైలు సంవత్సరానికి లక్షన్నర కిలోమీటర్లు తిరిగింది. ఇప్పటికే పది లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన మెట్రో రైళ్ల పీరియాడిక్ ఓవర్‌హాలింగ్ (పీవోహెచ్?) 2024-25లో పూర్తి చేశారు. అయితే ఈ పనులు దళలవారీగా మిగతా వాటికి చేయను న్నారు.క్షుణ్ణంగా తనిఖీ చేసి : మూడు కోచ్?లు ఉండే ఈ మెట్రోరైలు అన్ని భాగాలు విడదీసి, భద్రతా, వాటి పనితీరును పూర్తిగా తనిఖీ చేస్తారు. దీనికి సంబంధించి బోగీలు, చక్రాల సెట్?లు, సస్పెన్షన్? వ్యవస్థలు, ట్రాన్షన్? మోటార్లు, గేర్? బాక్స్?లు, నియంత్రణ పరికరాలతో సహా అన్నింటికి మరమ్మతులు చేస్తారు. మెట్రోరైలు ఇప్పటి వరకు అరిగిపోయిన, దెబ్బతిన్న భాగాల స్థానంలో అవసరమైతే కొత్తవి బిగిస్తారు. ఈ ప్రక్రియ పూర్తి అయ్యాక ప్రయాణానికి అనువుగా ఉందో లేదోనని మరోసారి పరీక్షిస్తారు. ఇవన్నీ ఉప్పల్?లోని మెట్రోరైలు డిపోలు నిర్వహిస్తున్నారు.మెట్రో రైలు జీవితకాలాన్ని పెంచుకు నేందుకు, సురక్షితమైన కార్యకలాపాలను నిర్వహించడానికి ఓవర్‌హాలింగ్ చాలా కీలకమనదని మెట్రో అధికారులు తెలిపారు.హైదరాబాద్? మహానగరం ఔటర్ రింగ్ రోడ్డు దాటి రీజినల్? రింగ్ రోడ్డు వరకు వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే హెచ్?ఎండీఏ పరిధి కూడా 7,257 చదరపు కిలోమీటర్ల పెరగనుండగా ,ప్రయాణించిన ప్రస్తుతం హైదరాబాద్? జనాభా 1.45 కోట్లు ఉండగా వచ్చే 20 ఏళ్లలో ఏకంగా 3 కోట్లకు చేరుకుందని హెచ్?ఎండీఏ అంచనా వేస్తోంది. ఈ దశలో ప్రజా రవాణాపై తెలంగాణ సర్కార్? దృష్టి పెట్టింది.రాబోయే సంవత్సరాలకు అవసరాలకు తగ్గట్లు ఇప్పటికే మాస్టర్? ప్లాన్?కు రూపకల్పన చేస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగమైన కాంప్రెన్సిన్? మొబిలిటీ ప్లాన్? (సీఎంపీ)ను రూపొందిస్తోంది. ఈ ప్లానింగ్?లో భాగంగా మూడు రిపోర్టులను సిద్ధం చేస్తున్నారు. ఎస్టిమేట్? పబ్లిక్ టాన్స్?పోర్టు నివేదికను ప్రస్తుతం పూర్తి చేశారు. దీనిపై పూర్తిగా సీఎంపీ రిపో ర్టు అందనుంది.ఎస్టిమేట్ పబ్లిక్ టాన్స్‌పోర్టు : హైదరాబాద్? మెట్రో 2050 నాటి అవసరాలకు తగ్గట్లు ఇప్పటికే మాస్టర్?ప్లాన్?ను రూపకల్పన చేస్తోంది. ఇందు లో భాగమైన కాంప్రెన్సివ్? మొబిలిటీ ప్లాన్?(సీఎంపీ)ను రూపొ ఒదిస్తోంది. ప్లానింగ్?లో భాగంగా మూడు రిపోర్టులను సిద్ధం చేస్తున్నారు. ఎస్టిమేట్ పబ్లిక్ టాన్స్‌పోర్టు నివేదికను ప్రస్తుతం పూర్తి చేశారు. ఆగస్టులో పూర్తి సీఎంపీ రిపోర్టు అందనుంది. మరో 20 ఏళ్లలో హైదరాబాద్?లో భారీగా అవసరమని తాజాగా సీఎంపీ అంచనా వేసింది. ఈ నగరంలో ప్రజా రవా ణాలో టీజీఎస్? ఆర్టీసీ కీలకంగా వ్యవ హరిస్తోంది. ప్రస్తుతం హెచ్?ఎండీఏ పరిధి వరకు అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు.



# రాజస్థాన్‌లో కూలిన యుద్ధవిమానం పైలట్ మృతి



**రాజస్థాన్:** ప్రమాదం చోటు చేసుకుంది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన యుద్ధ విమానం కుప్పకూలింది . ఈ ఘటనలో పలువురికి గాయాలైనట్లు తెలుస్తోంది.చురు జిల్లా రతన్‌గఢ్ ప్రాంతంలోని భానుడా గ్రామ సమీపంలో బుధవారం ఈ ఘటన చోటు చేసుకుంది. భారత వైమానిక దళానికి చెందిన జాగ్వార్ యుద్ధ విమానం కూలిపోయినట్లు రక్షణ శాఖ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. ఈ ఘటనలో పైలట్ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.ఇద్దరు వైమానిక సిబ్బంది గాయపడినట్లు తెలిసింది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి బయల్దేరి వెళ్లారు. ప్రమాదం సమయంలో పెద్ద శబ్దం వచ్చినట్లు స్థానికులు తెలిపారు.జెట్ పొలాల్లో కూలిందని, భారీగా మంటలు, పొగ ఎగసిపడినట్లు చెప్పారు.

# భారత్ బంద్- దేశవ్యాప్తంగా 10ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆందోళనలు



**కేరళ,** కొత్త కార్మిక చట్టాలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 10 ట్రేడ్ యూనియన్లు బుధవారం దేశవ్యాప్తంగా భారత్ బంద్?కు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాల పిలుపు మేరకు ఉద్యోగులు, కార్మికులు నిరసనకు దిగారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, ఎన్ఎండీసీ లిమిటెడ్, ఖనిజ, ఉక్కు కంపెనీల ఉద్యోగి సంఘాలు, బ్యాంకులు, బీమా కంపెనీలతో సంబంధం ఉన్న సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. యునైటెడ్ కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంస్థలు కూడా సమ్మెకు మద్దతు ఇచ్చాయి.బంగాల్, కేరళ, ఒడిశాలో ఎక్కువ ప్రభావంఈ బంద్?లో దాదాపు 25 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. బంద్ కారణంగాకంపెనీల ఉద్యోగి సంఘాలు, బ్యాంకులు, బ్యాంకులు, పోస్ట్, బీమా, రవాణా, పరిశ్రమ, బొగ్గు తవ్వకం నుంచి నిర్మాణం వంటి ప్రధాన రంగాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. కార్మిక సంఘాల పిలుపు మేరకు శ్రేణులు రోడ్లపైకి వచ్చారు. భారత్ బంద్ ప్రభావం అన్ని బంగాల్, కేరళ, ఒడిశాలో ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.కేరళలోని కొట్టాయంలో వ్యాపారస్థులు బంద్‌కు మద్దతు ప్రకటించారు. దుకాణాలు, షాపింగ్ మాల్స్ మూసి ఉంచారు. పుదుచ్చేరిలో బంద్ ప్రభావ ఎక్కువగానే ఉంది. ఆటోలు, బస్సులు రోడ్లపై రాలేదు. దుకాణాలనుబంద్‌చేసివ్యాపారస్తులుబంద్?కు మద్దతు తెలిపారు.

# భోజనానికి వస్తానని తల్లికి ఫోన్

## వంతెన పైనుంచి దూకిన డాక్టర్



**ముంబై:** ప్రముఖ హాస్పిటల్‌లో డాక్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి భోజనం కోసం ఇంటికి వస్తున్నట్లు తల్లికి ఫోన్ చేశాడు. కారులో బయలుదేరిన అతడు ఆ తర్వాత వంతెనపై నుంచి నీటిలోకి దూకాడు.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహా రాష్ట్ర రాజధాని ముంబై లో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల డాక్టర్ ఓంకార్ జేజే హాస్పిటల్‌లో పనిచేస్తున్నాడు. జూలై 7న రాత్రి వేళ హాస్పిటల్ నుంచి కారులో బయలుదేరాడు. తల్లికి ఫోన్ చేశాడు. ఇంటికి వస్తున్నానని భోజనం చేస్తానని చెప్పాడు. అయితే ఆ రాత్రి 9.40 గంటల సమయంలో ముంబై, నవీ ముంబైను కలిపే ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్ అయిన అటల్ సేతు బ్రిడ్జిపై కారు ఆపాడు. ఆ తర్వాత వంతెన పైనుంచి నీటిలోకి దూకాడు.కాగా, గమనించిన అక్కడున్న వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. వంతెనపై ఆగి ఉన్న కారు, అందులో ఐఫోన్ ఉండటాన్ని గమనించారు. కారు నంబర్ ద్వారా ఆ వ్యక్తిని జేజే హాస్పిటల్‌లో పని చేస్తున్న డాక్టర్ ఓంకార్‌గా గుర్తించారు. కోస్ట్ గార్డ్ సిబ్బంది పోలీసులు కలిసి రెండు రోజులుగా గాలిస్తున్నారు. డాక్టర్ ఓంకార్ వంతెన పైనుంచి నీటిలోకి ఎందుకు దూకాడు అన్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 26/11 ముంబై దాడుల కేసు తహవ్వూర్

## రాణా జ్యుడీషియల్ కస్టడీ మరోసారి పొడిగింపు

**ముంబై** 26/11 పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడైన తహవ్వూర్ హుస్సేన్ రాణా జ్యుడీషియల్ కస్టడీ ని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు మరోసారి పొడిగించింది. ఇప్పటికే ఆయనకు విధించిన కస్టడీ నేటితో ముగియడంతో రాణాను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 13 వరకు కస్టడీని పొడిగిస్తూ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ పాటియాలా హౌస్ కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో తహవ్వూర్ రాణా పేరును ఛార్జిషీట్‌లో పొందుపరిచింది. ఎన్ఐఏ దాఖలు చేసిన ఈ ఛార్జిషీట్‌ను ఆగస్టు 13న కోర్టు పరిశీలించనుంది. అప్పటి వరకూ రాణా ఎన్ఐఏ కస్టడీలోనే ఉండనున్నారు.పాక్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌ను..!ముంబై 26/11 పేలుళ్ల కేసులో రాణా నేరాన్ని అంగీకరించినట్లు ఇటీవలే వార్తలు వచ్చాయి. ముంబై ఉగ్రదాడి వెనుక తన పాత్ర ఉందన్న సంగతిని ఎన్ఐఏ విచారణలో అతడు అంగీకరించినట్టు జాతీయ మీడియా పేర్కొంది. పాక్ సైన్యానికి నమ్మకమైన ఏజెంట్‌గా ఉన్నాననే సంగతిని ఎన్ఐఏ అధికారులకు అతడు తెలిపినట్టు సమాచారం. అంతేకాదు తాను, తన స్నేహితుడైన డేవిడ్ హెడ్లీకి పాక్‌కు చెందిన లష్కరే తాయిబాతో సంబంధాలు ఉన్నట్టు కూడా రాణా అంగీకరించినట్టు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా ముంబై పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. మరో ఉగ్రవాది డేవిడ్ హెడ్లీతో అతడికి సన్నిహిత సంబంధాలున్నాయి. ముంబై పేలుళ్ల కేసులో రాణా ప్రధాన నిందితుడు. అతడు పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా పౌరుడు. ముంబై ఉగ్రదాడనరమేథంలో కుట్రదారు డేవిడ్ కోల్‌మాన్ హెడ్లీతో తహవూర్ రాణాకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఇద్దరూ కలిసి ఉగ్రదాడికి ప్రణాళిక రచించారు. దాడి అనంతరం అమెరికాకు పారిపోయాడు. 2009లో రాణాను అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి అమెరికాలోని జైలులో శిక్ష అనుభవిస్తున్న రాణాను అగ్రరాజ్యం ఇటీవలే భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీ లో ఉన్నారు.కాగా భారత్‌లో అక్రమంగా చొరబడిన 10 ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తమ నరమేథం మొదలుపెట్టారు. రెండు లగ్జరీ హోటళ్లు, రైల్వేస్టేషన్, జెవిస్ సెంటర్ ఇలా నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో ఏకంగా 60 గంటలపాటు సాగిన నరమేథంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు భద్రతాసిబ్బంది కూడా ఉన్నారు. భద్రతా బలగాల దాడిలో 9 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరో ఉగ్రవాది కసబ్‌ను ప్రాణాలతో పట్టుకున్నారు. ఆ తర్వాత అతడికి ఉరిశిక్ష విధించారు.





# 15 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేయాల్సిందే

## రేషన్ కార్డుదారులకు తహసీల్దార్ కీలక సూచన



**మహబూబ్‌నగర్ :** రేషన్ కార్డుదారులకు మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ తహసీల్దార్ మల్లికార్జున రావు కీలక సూచనలు చేశారు. రేషన్ కార్డుదారులు 15 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. లేదంటే సెప్టెంబర్ కోటా రేషన్ రాదని హెచ్చరించారు.మండల పరిధిలోని 29 రేషన్ డీలర్లతో తహసీల్దార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు నెలల కిందటే ఈకేవైసీ అప్‌డేషన్ ప్రొగ్రామ్‌ను ప్రభుత్వం ప్రారంభించిందని.. అయినప్పటికీ మండల పరిధిలో చాలా వరకు ఈకేవైసీ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఈకేవైసీ ఎందుకు పూర్తిచేయలేదని రేషన్ డీలర్లను ఆయన ప్రశ్నించారు. అయితే స్థానికంగా చాలామంది ఉండకపోవడం వల్లనే పెండింగ్‌లో ఉండిపోయిందని డీలర్లు ఈ సందర్భంగా తహసీల్దార్‌కు వివరించారు. దీనికి తహసీల్దార్ స్పందిస్తూ ఈకేవైసీ పూర్తి చేయడంలో రేషన్ డీలర్లు చొరవచూపాలని సూచించారు. వీలైనంత త్వరగా అన్ని గ్రామాల్లో ఈకేవైసీ పూర్తి చేసి ప్రజలకు రేషన్ అందేలా చూడాలన్నారు.

# గగన్‌యాన్ ప్రొపల్షన్ సిస్టమ్‌ను పరీక్షించిన ఇస్రో

**బెంగుళూరు:** అంతరిక్షంలోకి వ్యోమగాముల్ని పంపేందుకు గగన్‌యాన్ ప్రాజెక్టును ఇస్రో చేపడుతున్న విషయం తెలిసిందే. దానిలో భాగంగానే జూలై 3వ తేదీన మహేంద్రగిరిలో ఉన్న ప్రొపల్షన్ కాంప్లెక్స్‌లో స్పేస్ ఏజెన్సీకి చెందిన సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్‌లో రెండు పరీక్షలు నిర్వహించారు. ఒకటి స్వల్ప కాల వ్యవధి 30 సెకన్లు పాటు కాగా మరొకటి 100 సెకన్ల పాటు ప్రొపల్షన్ పరీక్షలు చేపట్టారు. హాట్ టెస్టులు నిర్వహిస్తున్న సమయంలో ప్రొపల్షన్ సిస్టమ్ సాధారణ స్థాయిలో పర్ఫార్మ్ చేశాయి.100 సెకన్ల పరీక్ష సమయంలో.. రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్ త్రస్టర్స్‌తో పాటు వేర్వేరు దశల్లో లిక్విడ్ అపోజి మోటార్ ఇంజిన్లు సక్రమంగా పనిచేశాయి. గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం ఇస్రోకు చెందిన లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్ .. టెక్నాలజీ డెవలప్మెంట్ కార్యక్రమాలు చూసుకుంటున్నది. గగన్‌యాన్ ఆర్బిటాల్ మాడ్యూల్‌లో ఎస్ఎంపీఎస్ విధానం కీలకం కానున్నది. ఆర్బిటాల్ మాన్యువోరింగ్ సమయంలో ఎస్ఎంపీఎస్ తప్పనిసరి అవుతుందని ఇస్రో పేర్కొన్నది. అయిదు లిక్విడ్ అపోజీ మోటారు ఇంజిన్స్, 16 రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్‌లు ఉంటాయి.





# సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే

## చర్యలు : కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నల్లగొండ రూరల్, జులై 09 :** నల్లగొండ జిల్లా పేజీలో బుధవారం ప్రచురితమైన ముషంపల్లి ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు నిల్.. అనే కథనానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించారు. పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలోని నీళ్ల హౌజ్‌ను పరిశీలించడంతో పాటు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గ్రాంట్ నుంచి తక్షణమే మోటార్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరుగుదొడ్లకు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే బాల బాలికలకు సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల విద్యాధికారి విధిగా పాఠశాలలను పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదిలో కాసేపు విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించారు. ఆమె వెంట నల్లగొండ ఎంపీడీఓ సిరిపురం వెంకట్‌రెడ్డి, ఎంఈఓ అరుంధతి, పాఠశాల హెచ్ఎం ప్రమీల, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షఫీయుద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ ఉన్నారు.

# గుజరాత్ యూనివర్శిటీలో కలకలం

## 100 మందికిపైగా విద్యార్థులకు అస్వస్థత

**గుజరాత్** ఓ యూనివర్సిటీలో కలకలం చోటు చేసుకుంది. దాదాపు 100 మందికిపైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు . వారంతా ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వడోదరలోని మహారాజా సాయాజీరావు విశ్వవిద్యాలయం లోని ఎస్‌డీ హాల్ హాస్టల్‌లో 100 మందికిపైగా విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మంగళవారం రాత్రి సమయంలో హాస్టల్‌లో డిన్నర్ చేసిన తర్వాత వారంతా ఇబ్బందికి గురయ్యారు. భోజనం చేసిన కొన్ని గంటల తర్వాత విద్యార్థులు విరేచనాలు, వాంతులు, తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడ్డారు. మెస్‌లో భోజనం చేసిన సుమారు 350 మంది విద్యార్థుల్లో 100 మందికిపైగా విద్యార్థుల్లో ఫుడ్ ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించాయి. హాస్టల్ యాజమాన్యం వెంటనే విద్యార్థులను చికిత్స నిమిత్తం గోత్రి, సాయాజీ ఆసుపత్రులకు తరలించారు భోజనం చేసిన కొన్ని గంటల తర్వాతఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. కలుషితమైన ఆహారం వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు అనుమానిస్తున్నారు. అయితే, అదృష్టవశాత్తూ విద్యార్థుల పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనతో వర్సిటీ హాస్టల్‌లో ఆహార భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు వర్సిటీకి చేరుకొని హాస్టల్ మెస్‌నుంచి శాంపిల్స్ కలెక్ట్ చేసుకున్నారు.మరోవైపు హాస్టల్ మెస్‌లో అందించే ఆహారం నాణ్యత విషయంలో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ నాణ్యత విషయంలో గతంలో చాలాసార్లు హాస్టల్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అయినప్పటికీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి ఇలా నాసిరకం ఆహారం తింటున్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



# ఉపాధి కూలీలకు 200 పని దినాలు

## కల్పించాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం నిరసన

**ఎల్గోయి జూలై 9 :** వ్యవసాయ కూలీలకు ఏడాదికి కనీసం 200 పని దినాలు, రోజుకు రూ.600 కూలి కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎల్గోయి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బి రాంచందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మిక వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేస్తేనే కూలీలకు స్థిరమైన ఆదాయం, జీవన భద్రత లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్జ్ కోసం భూములు ఇచ్చిన రైతులకు పునరావాసం ఇప్పటికీ కల్పించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటి వరకు 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల పక్షాన లేవని, రైతులు%-%కూలీల ప్రయోజనాల కోసం ఎర్రజెండా ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగును ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

# ‘బ్రిక్స్’ దేశాలపై అగ్రరాజ్యం అక్కసు

కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది. భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటిం చారు. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని



బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ‘బ్రిక్’గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో ‘బ్రిక్స్’గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపటడం లేదు.బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి మేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉన్న సరిహద్దు వివాదాల వంటివి కూటమి ఐక్యతకు తూట్లు పొడుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

# ఏం ఒరగబెట్టారని శాంతి బహుమతి



ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు శ్వేతసౌధంలో విందు ఇవ్వడం, అనంతరం పాకిస్తాన్ ప్రభుత్వం నుండి అధికారికంగా ట్రంప్‌కి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని సిఫార్సు చేయడం. ఇది జరిగి ఇరవై నాలుగు గంటలు గడవకముందే చంచల మనస్తత్వం, దూకుడు స్వభావం కలిగిన ట్రంప్ ఇరాన్ లోని మూడు అణ్వస్త్ర స్థావరాలపై (నతాంజ్, ఫోర్డో, ఇస్ఫహాన్) గత నెల (22-జూన్, -2025) మొదటిసారిగా తయారుచేసి పెట్టుకున్న బంకర్ బ్లస్టర్ బాంబులను ప్రయోగించి ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలోకి తన ప్రమేయం లేకున్నా సినిమాలలో తళుక్కున మెరిసే అతిథి పాత్రవలే వచ్చి ఇరాన్‌లో విధ్యంస రచన చేసి ప్రపంచ రాజకీయాలలో ఓ చెడు ముద్రను వేసుకున్నాడు. దీని ఫలితం బహుశా ఇజ్రాయెల్ పాలకులు గాని, దానికి వంతపాడే అమెరికా అధికార గణం కూడా ఇరాన్‌ను తక్కువ అంచనా వేయడమే.గత ఇరవై ఒక్క నెలలుగా ఇజ్రాయెల్ గాజాలో ఎంతటి నరమేధం సృష్టిస్తుందో ప్రపంచం మొత్తం రెండు కళ్ళ వెడల్పు చేసుకోని చూస్తూనే ఉంది. పాలస్తీనలో ఇప్పటి వరకు (18 జూన్, -2025 నాటికి) 57,800 మంది చనిపోయారని నివేదికలు తెలియజేస్తున్నాయి. వీరిలో అత్యధికంగా చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు వీరెవరు ఇజ్రాయెల్ పైకి యుద్ధానికి నేరుగా వెళ్ళినవారు కాదు. అలా అని ఈ ఇరవై ఒక్క నెలల యుద్ధకాలంలో హమాస్ పూర్తిగా తుడిచిపెట్టుకనిపోయిందా అంటే సమాధానం లేని ప్రశ్న. అంటే ఇజ్రాయెల్ హమాస్‌పై యుద్ధం ప్రకటించి ఏం సాధించింది గాజా ప్రాంతం మొత్తాన్ని నేలమట్టం చేసింది. అక్కడి ప్రజల జీవితాల్ని ఛిన్నాభిన్నం చేసింది. ఇది చాలదన్నట్లుగా ఇరాన్‌పైకి ఆలోచన వచ్చిందే తడువుగా (13 జూన్, 2025 న) దాడికి ఆదేశాలివ్వడం నేతన్యాహు చేసిన రెండో అవివేకపు ఆలోచన.ఇరాన్‌తో యుద్ధం ప్రారంభిస్తే త్వరగా లొంగిపోతుంది. అక్కడి పాలకులతో కాళ్ళబేరానికి రప్పించి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టం (ఎన్‌పిటి) మీద సంతకం చేయించుకోవాలని చూశారు. కానీ వారు అనుకున్నట్లుగా జరుగలేదు. ఫలితంగా రెండు వైపుల పది రోజుల పాటు (23 -జూన్, -2025 వరకు) జరిగిన యుద్ధంలో ఇరాన్ వైపు సుమారు ఎనిమిది వందల మంది, ఇజ్రాయెల్ వైపు వందమంది పౌరులు మరణించినట్లు సమాచారం. ఇక భౌతికంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడం చాలా కష్టమైన అంశం. గతంలో ఇజ్రాయెల్ అరబ్ దేశాలతో జరిగిన యుద్ధంలో (1967) కేవలం వారం రోజుల్లోనే గెలిచింది. మళ్ళీ ఇరాన్‌పై అలాగే గెలుస్తామని అనుకోవడం ఇజ్రాయెల్ చేసిన అతి పెద్ద పొరపాటు.

# కార్పొరేట్ లాభాల కోసమే గాజాలో మారణకాండ

ఏడాదిన్నరకు పైగానే గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతున్నది. ఇప్పటి వరకు 85 వేల టన్నుల బాంబులతో ఆ ప్రాంతాన్ని శిథిలాల కుప్పగా మార్చింది. 18 నెలల కాలంలోనే గాజాపై ఇజ్రాయెల్ జారవిడిచిన బాంబులు హిరోషిమాపై వేసిన అణుబాంబు శక్తి కంటే ఆరు రెట్లు ఎక్కువ. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 56 వేల మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయారని గాజా హెల్త్ మినిస్ట్రీ ప్రకటించింది. లక్షలాది మందికి గాయాలయ్యాయి. గాజా జనాభాలో సగం మంది నిర్వాసితులయ్యారు. వెస్ట్ బ్యాంక్‌లో కూడా వెయ్యి మంది పాలస్తీనియన్లు మరణించారు. అక్రమ సెటిల్‌మెంట్ కార్యకలాపాలు, హింస పెరిగాయి. ఈ చర్యలను ఇప్పటికే ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసిజె) ఆక్షేపించింది.దీన్ని జెనోసైడ్‌గా నిర్ధారించేందుకు అన్ని ఆధారాలున్నాయని చెప్పింది. అయితే ఈ మరణ మృదంగానికి, యుద్ధం దీర్ఘకాలం కొనసాగడానికి కారణాలను చెబుతూ ‘ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్’ పేరిట యుఎన్ స్పెషల్ రిపోర్టర్ ఫ్రాన్సెస్కా అల్బనీస్ యునైటెడ్ నేషన్స్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు సమర్పించిన నివేదిక.. లాభాలకోసం కార్పొరేట్ కంపెనీలు చేసే దురాగతాలను మరోసారి ప్రపంచానికి తెలియజేసింది. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబిఎం వంటి ప్రసిద్ధ కంపెనీలు తమ ప్రయోజనాలకోసం గాజాలో జెనోసైడ్ కొనసాగేలా మద్దతుగా నిలుస్తున్నాయని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఈ సంస్థలు జెనోసైడ్, ఆక్యుపేషన్‌లో పాల్గొంటూ అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొంది.గాజా సంఘర్షణలో 48కి పైగా కార్పొరేట్ సంస్థలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాల్గొంటున్నట్లు ‘ఫ్రం ఎకానమీ ఆఫ్ ఆక్యుపేషన్ టు ఎకానమీ ఆఫ్ జెనోసైడ్’ నివేదిక పేర్కొంది. ఇందులో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఐబిఎం, పాలంటిర్ టెక్నాలజీస్, లాక్‌హీడ్ మార్టిన్, ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు ఉండడం గమనార్హం. ఈ నివేదిక ప్రకారం 2023 నుంచి టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ 213 శాతం పెరిగి, 225.7 బిలియన్ డాలర్ల మార్కెట్ లాభాలను సాధించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఎఐకు డిమాండ్ పెరగడంతో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలు లాభాలు పొందుతున్నాయి. 2023 నుండి ఇజ్రాయెల్ సైనిక వ్యయం 65% పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరడంతో ఆయుధ సంస్థలు సైతం లాభాల్లో నడుస్తున్నాయి.ఇజ్రాయెల్ ప్రభుత్వానికి క్లౌడ్ సేవలు అందిస్తున్న గూగుల్ క్లౌడ్ 2024 చివరి త్రైమాసికంలో 12 బిలియన్ డాలర్ల ఆదాయంతో 30 శాతం పెరుగుదలను, అమెజాన్ వెబ్ సర్వీసెస్



28 బిలియన్ డాలర్ల ఆదాయంతో 19 శాతం పెరుగుదలను సాధించాయని నివేదికలో పొందుపరిచారు.పాలంటీర్ టెక్నాలజీస్, ఐబిఎం వంటి కంపెనీలు సైతం వివిధ సేవలు అందిస్తూ లాభాలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తున్నది. ఎల్బిట్ సిస్టమ్స్, ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ యుద్ధంకోసం ఇజ్రాయెల్‌కు డ్రోన్లు, ఆయుధాలను సరఫరా చేస్తూ గణనీయమైన లాభాలు ఆర్జిస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన తర్వాత ఎల్బిట్ సిస్టమ్స్ లాభాలు 18.7 శాతం పెరిగాయి. ఎఫ్-35 ఫైటర్ జెట్లను సరఫరా చేసే లాక్‌హీడ్ మార్టిన్ సైతం లాభాల్లో ఉన్నది.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి.



**ఓదెల: జులై 9**
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలనూరు గ్రామంలో మృతుడు మాటేటి రాజేశం తండ్రి పేరు కనకయ్య వయసు 46 సంవత్సరాలు కులం పద్మశాలి, వ్యక్తి కి వివాహము అయ్యి విడాకులు కావడం వలన ఒంటరితనముతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది. జూలై 8 రోజు ఉదయం 9 గంటలకు ఇంటిలో ఎవరూ లేని సమయంలో తన సొంత ఇంటి లో ఏదో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి తీసుకురాగా, చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి తొమ్మిది గంటలకు మరణించాడని అన్న మాటేటి గణేష్ ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపినారు.

# నర్సిపురం హై స్కూల్ అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర.



**పార్వతిపురం మన్యం జిల్లా. జూలై 9.** పార్వతీపురం : పార్వతీపురం మండలం నర్సిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం ఉదయం ప్రారంభించారు. విద్యాశా5 అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి నూతన గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే సిబ్బందితో మాట్లాడి పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వసతులు కల్పనకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇదే పాఠశాలలో తాను చదువుకున్నానని ఈ పాఠశాలను జిల్లాలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలకు అవసరమైన పనుల గురించి నివేదికను ఉపాధ్యాయులను కోరినట్లు వెల్లడించిన ఎమ్మెల్యే వాటిని సాధించి ఉన్నతంగా తీర్చి దిద్దుతానన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యాబోధన సక్రమంగా సాగాలని ఉపాధ్యాయులకు నిర్దేశించారు. కాగా రేపు జన్మదినోత్సవం జరుపుకోనున్న ఎమ్మెల్యే విజయ్ చంద్రకు హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక టిడిపి నాయకులు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సత్కరించి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలంటూ ఎమ్మెల్యేకు అభినందనలు తెలియజేశారు.

# వైభవంగా సిటీ కాలేజీలో జాతీయ విద్యార్థి దినోత్సవం



**ఎల్బీనగర్ జూలై 09** హైద్రాబాద్ సిటీ కళాశాల ఆధ్వర్యంలో 77వ స్థాపన దినోత్సవం, జాతీయ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఆవిష్కరించారు. ఎబివిపి స్థాపన దినోత్సవం, జాతీయ విద్యార్థుల దినోత్సవం సందర్భంగా విద్యార్థి నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు జితేందర్, చార్మినార్ నగర కార్యదర్శి రవితేజ, విద్యార్థి నాయకులు సంతోష్, శివ, కళాశాల కార్యదర్శి అక్షయ్, దుర్గాప్రసాద్, అనిల్, దేవేందర్,సాకేత్,సుందర్,శివమణి,నాగరాజ్,మనీష్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# చింతల మానేపల్లి మండలంలో,కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మానవహార.





**చింతల మానేపల్లి:జులై 09**
తెలంగాణ రాష్ట్రంలో పనిగంటల పరిమితిని 8 గంటల నుండి 10 గంటలకు పెంచుతూ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా. చింతల మనేపల్లి మండల కేంద్రం లో కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుండి ఛత్రపతి శివాజీ చౌరస్తా వరకు భారీ ర్యాలీ తీసి మానవహారం చేపట్టారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ... కార్మికుల శ్రమను దోపిడీ చేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిగంటలను పెంచిందని విమర్శించారు. కార్మికులకు కనీస వేతనంగా 26 వేల తో పాటు పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక వ్యతిరేక ఉత్తర్వులను రద్దు చేయాలని లేకపోతే కార్మిక ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా మక్తల్ లో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**మక్తల్ : జూలై లై 9,**
నారాయణపేట జిల్లా మఖ్తల్ లోని స్వామి వివేకానంద చౌరస్తా లో ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ స్వామి వివేకానంద. భారతమాత చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 76 ఏళ్లుగా ఎన్నో విద్యారంగ సమస్యల పట్ల పోరాటం చేస్తూ వస్తున్నదని కళాశాలలో మౌలిక వసతులు కావొచ్చు, ఫీజు రీయింబర్స్, హాస్టల్స్ సమస్యలు ఆకాడమిక్ సమస్యలు ఇలా విద్యార్థుల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తున్నదని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన పరిషత్ నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ నలుమూలల విస్తరిస్తూ 60 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లుతోందని తెలిపారు. గడిచిన 76 సంవత్సరాల్లో ఎన్నో అటుపోట్లను అధిగమిస్తూ మరెన్నో విజయాలను చూసిందని అనేక రకాల రంగాలలో విద్యార్థులకు లీడర్షిప్ క్వాలిటీస్ అందిస్తూనే దేశవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి పరిషత్ పెద్దన్న పాత్ర పోషించిందని రాష్ట్ర సాధనకు అనేక వినూత్న కార్యక్రమాలు చేసి విద్యార్థి లోకాన్ని, యావత్ తెలంగాణ సమాజాన్ని నిస్వార్థంగా ఉద్యమం వైపు నడిపించిన ఘన చరిత్ర ఏబీవీపీ సొంతమని గుర్తు చేశారు.. కరోనా కారణంగా దేశమంతా ఇండ్లకే పరితమైన పరిస్థితులలో ఏబీవీపీ దేశవ్యాప్తంగా ముందుండి ప్రాణాల ను సైతం లెక్కచేయక సమాజసేవ వారియర్ లుగా పనిచేసిన విషయాన్ని దేశం గుర్తించిందన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఏబీవీపీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినూత్నకార్యక్రమాలు నిర్వహించనుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షుడు నిఖిల్ సంయుక్త కార్యదర్శి వినయ్, రాహుల్,మహేందర్,నాని, అరవింద్, అనిల్,సాయి ప్రకాశ్, బాలరాజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా నడిచేది ఎలా





- ప్రభుత్వాలు మారినా పట్టించుకోని నాయకులు

**- హామీలు ఇచ్చి రోడ్లు బాగు చేయడం మరిచిపోయిన నాయకులు**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : జులై 09,**
సిర్పూర్ నియోజకవర్గం,బెజ్జూర్ నుండి సోమిని వరకు ఉన్నా ప్రధాన రహదారి మొత్తం గుంతలు, బురదమయంతో ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దిగా ఉండే రహదారిని పూర్తిగా మరమ్మతులు చేసి మెరుగైన సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరో నాయకులు మారిన రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టం లేదని, ఇకనైనా నాయకులు అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే మండలానికి సంబంధించిన పనులు ఏమైనా ఉంటే వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్సులు రావడానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. గతంలో గర్భిణీ స్త్రీలను తీసుకు వస్తున్న సందర్భంలో రోడ్లపైనే ప్రసవించిన సందర్భాలున్నాయి. రోగులను సరైన సమయంలో రోడ్లు బాగోలేక ఆసుపత్రికి తీసుకోవెళ్ళలేక మరణించిన సందర్భాలు ఉన్నాయి. ఎన్నికలకు ముందు వచ్చిన నాయకులు మేము అధికారంలోకి వస్తే రోడ్డు బాగు చేయిస్తామని చెప్పిన వారే తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టించుకునే నాధుడు లేరని గ్రామ ప్రజలు వాపోయారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తిరుగు ప్రయాణంలో రోడ్డు బాగోలేక కొన్ని సందర్భాలలో వేరే ఊర్లలో పడుకొని ఆ తర్వాత ఇంటికి చేరుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. వచ్చిన నాయకులు హామీలకు తప్ప రోడ్డు బాగు చేస్తాలేరని ప్రజలు అన్నారు. ఇకనైనా ప్రజలు ఇబ్బందు లను పట్టించుకోని రోడ్డు బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# సిఐటియు ఓదెల మండల కమిటీ ఆధ్వర్యంలో 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలని తహశీల్దార్ కి వినతి పత్రం



**ఓదెల :జూలై 9,**
కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునర్దరించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి, కార్మికులకు నష్టం చేసి, పెట్టుబడిదారులకు, యాజమాన్యాలకు లాభం చేసే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలనిప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, కార్మికులందరికి కనీస వేతనం నెలకు 26 వేలు నిర్ణయించి ఇవ్వాలని తదితర డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు 2025 జూలై 9న దేశవ్యాప్త సమ్మె పిలుపునిచ్చాయి అందులో భాగంగా బుధవారం మన మండలంలోని వివిధ రంగాల కార్మికులం ఈ క్రింది డిమాండ్స్ పై సమ్మెలో పాల్గొన్నాము. కావున ఈ క్రింది సమస్యలు ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. డిమాండ్లు: 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునఃపరిశీలించాలి. 2. కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి ఇవ్వాలి. 3. రాష్ట్ర ప్రభుత్వం 8 నుండి 10 గం?ల పనిగంటలు పెంచుతూ జారీ చేసిన 282 జి.ఓ. ను రద్దు చేయాలి. 4.గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి 5.ఆశ కార్యకర్తలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలి, పని భారం తగ్గించాలి. 6.అంగన్వాడి టీచర్లను, ఆయాలను కార్మికుల చట్టాల పరిధిలో తేవాలి. 7. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. 8. సింగరేణి, ఎన్టీపీసీ, ఎల్ఐసి, రైల్వే, బ్యాంకులు తదితర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి.

# వర్ధన్నపేటలో కార్మికుల భారీ ర్యాలీ







**వర్ధన్నపేట ప్రతినిధి : జూలై 9 ,**
దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారువివేకానంద విగ్రహం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు అంగన్వాడీలు, ఆశాలు, బిల్డింగ్ రంగ కార్మికులు, మున్సిపల్, హమాలి కార్మికులు పలు రంగాలకు చెందిన కార్మికులు వివిధ ట్రేడ్ యూనియన్ ల నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ తీశారు. తహసిల్దార్ కార్యాలయం వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నినాదాలతో ర్యాలీగా వెళ్లి వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య మాట్లాడుతూ సాధించుకున్న 29చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో 4 లేబర్ కోడ్ లు తెచ్చి కార్మికులను మరింత దిగజార్చి వారి సంక్షేమాన్ని గాలికి వదిలారన్నారు.కార్మికుల వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మిక లోకం మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్యూరిటీ గార్డ్ యూనియన్ నాయకులు ఎండి యాకూబ్ అలీ ఏ నర్సోజి ,అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షులు కరిమెల పద్మ, కార్యదర్శి స్వరూ ప మున్సిపల్ నాయకులు తుమ్మల విజయ్ కుమార్ రాధిక అమ్మి బాబు, ఆశాలు నాగమణి రాధిక, సివిల్ సప్లై హమాలీలు వేణు, గ్రామ పంచాయతీ వర్కర్ నాయకులు గుగులోతు గోపి, విజ య్, పలు రంగాల చెందిన కార్మికులు సిఐటియు, సిపిఐ, ఎం సిపిఐ, ఏఐసీసీటియు, పలు రంగాలకు చెందిన నాయకులు తుమ్మల సాంబయ్య, ఆరేలి రవి, సత్యనారాయణ, మంద రవి,లు రంగాల నాయకులు కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కోనాపురం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు





**-వడ్డీ లేని రుణాలతో మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు**
**-నూతన వ్యాపార ఏర్పాటుకు ఇందిరా మహిళా శక్తి పథకం**

**చెన్నారావుపేట: 9 జూలై**
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో డి.ఆర్.డి.ఓ కౌసల్యాదేవి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఇందిరా మహిళా శక్తి సంబరాలు మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు.ఇందులో భాగంగా బుధవారం కోనాపురం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరా మహిళా శక్తికి సంబంధించి చిత్రం మహిళ సంఘం సభ్యులు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమ్యూనిటీ కో'ఆర్డినేటర్ శ్రీలత మాట్లాడుతూ: సకాలంలో వడ్డీ లేని రుణాలు 20 లక్షల వరకు అందిస్తూ, 2 లక్షల వరకు ప్రతి సభ్యురాలికి రుణ బీమా, 10 లక్షల వరకు ప్రమాద బీమా, మహిళా సంఘాలకు సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, క్యాంటీన్, పౌల్ట్రీలు మొదలగు వ్యాపారాలు మహిళలు చేసుకొని ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడుతుందని అన్నారు.ఏపీఎంలు ఈశ్వర్, ప్రేమ్ రాజు మాట్లాడుతూ: మహిళలు తీసుకునే ప్రతి ఋణము ఆదాయ అభివృద్ధి కోసం ప్రణాళికలు చేపట్టాలని, ఉత్పత్తి రంగంలో ముందుకొచ్చే మహిళలకు అన్ని రకాల సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి అందించడానికి సిద్ధంగా ఉన్నారని, మార్కెటింగ్ మెలుకువలు, ప్యాకింగ్, లేబులింగ్, అంశాలలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ దిశలో ప్రతి మహిళా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, అధ్యక్షులు, వివోలు, సిఏలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సిగాచిలో మృతి చెందిన కుటుంబాలకు కోటి నష్టపరిహారం ఇవ్వాలి

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్**
**- ఆచూకీ దొరకని కార్మికుల కుటుంబాలకు 15లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు**
**- పరిశ్రమ యాజమాన్యంను వెంటనే అరెస్టు చేయాలి**
**- ప్రమాద ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలి**



**పటాన్ చెరు :** సిగాచి పరిశ్రమ ప్రమాదంలో మృతిచెందిన కార్మిక కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, ఇప్పటివరకు ఆచూకు దొరకని ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలు 15 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిగాచి పరిశ్రమలో ఇప్పటివరకు 44 మంది మృతి చెందారని, ప్రమాదం జరిగి నేటికీ పది రోజులైన మరో 8 మంది కార్మికుల ఆచూకీ కని పెట్టకపోవడం దారుణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో అదునాతన టెక్నాలజీ ఉంటుందని వాటన్నిటిని ఉపయోగించాలని అన్నారు. 8 మంది కార్మికులు రాహుల్ కుమార్ శర్మ (ఉత్తర ప్రదేశ్), జి.వెంకటేష్ (ఆంధ్ర ప్రదేశ్), సిల్వేర రవి (తెలంగాణ), శీవుజీ కుమార్ (బీహార్), విజయ్ కుమార్ నిషాద్ (యూపీ), 6.అఖిలేష్ కుమార్ నిషాద్ (యూపీ), ఇర్ఫాని ఆన్సర్ (ఝూరఖ?ండ్), జస్టిన్ (తెలంగాణ) కార్మికులకు జిల్లా అధికారులు, యాజమాన్యం ప్రతినిధులు ఒక్కొక్క కుటుంబానికి 15 లక్షల చొప్పున పరిహారం ఇచ్చి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తుందని, ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని లేనిపక్షంలో కార్మికులకు న్యాయం జరిగే వరకూ సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు. ఉన్నత స్థాయి కమిటీ, నిపుణుల కమిటీ విచారణ జరిగినప్పటికీ నేటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ప్రమాద ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటిని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యాజమాన్యంను అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం



**కర్నూలు జిల్లా :** కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ యస్.రవీంద్ర బాబు ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్‌లోలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్‌వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుండి 6 రోజులపాటు బీఎల్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఒక్కో రోజు 50 మంది చొప్పున 258 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం 30 మార్కుల పరీక్ష పెట్టి, సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూరు బాష, ఆర్ఐ రాజు, సినియర్ అసిస్టెంట్ సాదిక్, తదితరులు, పాల్గొన్నారు

# పెద్దపప్పూరు మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ





**తాడిపత్రి :** కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ 44 పాత కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులను ప్రవేశపెట్టిన దానిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా పెద్దపప్పూరు మండల కేంద్రంలోసి ఐ టి యూ పెద్దపప్పూరు ఇంచార్జి అమ్మలదిన్నె కుళ్లాయప్ప ఆధ్వర్యంలో మరియు అంగన్వాడి వర్కర్లు, ఆశ వర్కర్లు, వాటర్ వర్క్స్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దపప్పూరు మండలం కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ తోనిరసన నిర్వహించారు. సిఐటియు తాడపత్రి సీనియర్ నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ బిల్లులను ప్రవేశపెట్టి కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తోందని విమర్శించారు. అదానీ, అంబానీల వంటి బడా కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తూ కార్మికుల హక్కులను ఖూనీ చేస్తోందని తెలిపారు. టిడిపి, వైసిపి పార్టీలు బిజెపి విధానాలకు వత్తాసు పలుకుతున్నాయని ఎద్దేవా చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో కార్మికులను నడ్డి విరిచేలా శ్రమింపజేసి కార్పొరేట్ శక్తులు లాభపడుతున్నాయని ఆరోపించారు. పాత కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, లేకపోతే రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్మికుల ముఖ్యమైన డిమాండ్లు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి, స్కీం వర్కర్లను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపప్పూరు ఇంచార్జ్ అమ్మలదిన్నె కుళ్లాయప్ప సిఐటి తాడపత్రి ఇంచార్జ్ జగన్మోహన్ రెడ్డి ఆశా వర్కర్లు కళ్యాణి చంద్రకళ రామలక్ష్మమ్మ సహిన మాణిక్యమ్మ సరస్వతి అమరావతి రమాదేవి శివలక్ష్మి సుబ్బరత్నమ్మ లక్ష్మీ కులాయమ్మ పెద్దక్క తదితర నాయకులు మరియు అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఏపి వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం





**తాడిపత్రి :** దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గం నంద్యాల రోడ్డు నందు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగినది కావున ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య మాట్లాడుతూ కేంద్రంలో కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కనీసం వేతనం నెలకి 26,000 చెల్లించాలని కాంట్రాక్టు కార్మికులను స్కీం వర్కర్ ని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు రంగానికి బదిలీ చేయడం ఆపాలి జాతీయ ఆస్తులు అమ్మకాని నిలిపివేయాలని ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అలాగే గతంలో ఉన్నటువంటి కార్మిక చట్టాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేస్తూ కొత్త చట్టాలన్నీ తేవడం ద్వారా అనేక రకమైనటి కార్మికులకు దుర్భారమైనటువంటి చట్టాలు తీసుకురావడంతోటి ఆదాని అంబానీ లకు ఉపయోగపడేలా చట్టాలను చేస్తూ కేంద్ర రాష్ట్రాలు పరిపాలిస్తున్నటువంటి నాయ కులకు వివిధ రకాల లో పనిచేస్తున్నటువంటి కార్మికులు విన్నపం ఏమంటే మీరు తెచ్చినటువంటి చట్టాలలో మాకు ఎలాంటి ఉపయోగాలు లేవు కాబట్టి ముందున్నటువంటి చట్టాలను పునరుద్ధించాలని యావత్ ప్రజలు కార్మికులు కోరుకుంటున్నా అటువంటి విషయాలు మీ దృష్టికి రాలేదేమో కానీ ఇక్కడ ప్రజలు పూర్తిగా ప్రజానీకానికి సరైనటువంటి పద్ధతిలో వారికి న్యాయం చేకూర్చే విధంగా చట్టాలు తీసుకుని రావాలని కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి రంగయ్య సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శి ఏ నాగ రంగయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ఓబులేసు ఎర్రప్ప నాగార్జున మహిళా నాయకులు రాములమ్మ మంగమ్మ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు

# వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ




**కుందుర్పి :** కుందుర్పి మండల కేంద్రంలో మండల కన్వీనర్ హనుమంత రాయుడు ఆధ్వర్యంలో జరిగిన సందర్భంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ.శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి మరియు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి ఆదేశాలు మేరకు తేదీ 09-07-2025 అనగా బుధవారం ఉదయం 11.00 గంలకు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ తలారి రంగయ్య గారి అధ్యక్షతనలి కుందుర్పి మండలం వైఎస్ఆర్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగిందిఈ సమావేశమునకు అధ్యక్షత,వహించి, మండల కన్వీనర్ గారు మాట్లాడుతూ,,, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడే 13 నెలలు, అవుతున్న, ఎన్నికల్లో చెప్పిన హామీలను, మరిచిపోయి రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని, నిర్వహిస్తున్నారని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఏ ఒక్కటి కూడా, అమలు కావడం లేదని కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తలారి రంగయ్య సార్ గారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుని, పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నానని తెలియజేశారు. కానీ ప్రభుత్వా అధికారులకు, ఏదైనా సమస్యపై మనం విన్నవించే సమయంలో మనం పేపర్ (అనగా అర్జీ ) మూలకంగా, ఇస్తే సమస్య పరిష్కారం కొరకు అధికారులు పనిచేస్తారని, ఫోన్లో ద్వారా చెబితే పనులు జరగావని, కార్యకర్తలకు తెలియజేశారు,అలాగే బాబు షూరిటీ-మోసం గ్యారంటీ చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ ( రిలీజింగ్ చంద్రబాబు మేనిఫెస్టో) కార్యక్రమం లో భాగంగా కుందుర్పి మండలం నందు నిర్వహించి, ప్రతి ఒక్కరూ ఇంటింటా వెళ్లి, 2024 ఎన్నికల మేనిఫెస్టో లో చంద్రబాబు ఇచ్చినటువంటి హామీలను గుర్తు చేస్తూ ప్రజలను వంచిస్తున్న తీరును వివరిస్తూ పార్టీ రూపొందించిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను ప్రతి ఒక్కరితోను స్కాన్ చేయించి,చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేస్తున్న తీరును ప్రతి ఒక్కరికీ వివరించాలని ప్రతి ఒక్కరికి సూచించారు, మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ( రిసీవింగ్ చంద్రబాబు మేనిఫెస్టో ) ను ఆవిష్కరించిన మాజీ mp, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి సమన్వయా కర్త, డాక్టర్ తలారి రంగయ్య గారు, మరియు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి, బోయ తిప్పేస్వామి,ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ లు, మాజీ ప్రజాప్రతి నిధులు,పార్టీ నాయకులు,జిల్లా మండల స్థాయి,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని అడ్డుకుంటాం సాకే హరి



**అనంతపురం :** ఆర్డీటీ సమస్యపై ముఖ్యమంత్రిని కలవనీయకపోవడం చాలా అన్యాయమని ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి మండిపడ్డారు. బుధవారం కొత్తచెరువు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం ఇవ్వడానికే అనుమతించకపోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆర్డీటీ పరిక్షన జేఏసీ ఆధ్వర్యంలో మోకాళ్ళ మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ముఖ్యమంత్రిని కలచేందుకు అనుమతి కల్పించాలని గత ఐదు రోజుల క్రితమే కోరమన్నారు. కలెక్టర్ ఏ మాత్రం సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం బాధ కలిగించిందన్నారు. ముఖ్యమంత్రి గారు ఎమ్మెల్యేలతో మాత్రమే ఆర్డీటీ ఆర్డిటి సమస్య చర్చిస్తారా..? బాధితులు,లబ్ధిదారులు ఎస్సీ ఎస్టీలతో అర్జీ స్వీకరిస్తే జరిగే నష్టమేమిటో అన్నారు. ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయంగా పేద ప్రజల కోసం అనేక సేవలు చేసిన ఆర్డీటీని అనేక ఇబ్బందులు గురి చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఆర్డీటీకి వెంటనే ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్ చేయించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వములో పరదాలు,ఆంక్షలు అడ్డంకులు అరెస్టులు ఉండనే ఉండవని గొప్పలు చెబుతూనే పేదల ఆర్డీటీ అంశంపై అర్జీ ఇస్తామంటే అనుమతించకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో ఉన్నది డబ్బులు ఇంజన్ సర్కారే కదా ఆర్డీటీ గురించి ఎందుకు మాట్లాడలేకపోతున్నారో పేద ప్రజలకు కచ్చితంగా సమాధానం చెప్పి తీరాల్సిందే అన్నారు. రేపు ముఖ్యమంత్రి పర్యటనలో ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ సమక్షంలో సేవ్ ఆర్డీటీ అంటూ వినతి పత్రం ఇవ్వాలనుకున్నామని ఆపాలని చూస్తే ముఖ్యమంత్రి పర్యటన అడ్డుకోవడానికి సిద్ధపడతామన్నారు. అందుకోసం కొత్త చెరువులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గరకు గురువారం 10 గంటలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలు ఆర్డీటీ లబ్ధిదారులు వివిధ కుల ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు సోదన పల్లి రామాంజనేయులు.ఎమ్మెస్ ఎఫ్ రవి. దళిత సమైక్య నారాయణ. సమతా సైనిక్ దళ్ సుగమంచి శ్రీనివాసులు.జై భీమ్రావు పార్టీ ఊటుకూరు నాగరాజు.అంబేద్కర్ సేన గోపాలకృష్ణ,శశి ధర్.జేఏసీ నాయకులు రామకృష్ణ.రాకెట్ల. సూర్యనారాయణ.నరేంద్ర.అనిల్.మూర్తి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతలో పెరుగుతున్న అక్యూట్ మైలోయిడ్ లుకేమియా..! ఈ క్యాన్సర్ లక్షణాలు ఇవే..!




భారత్‌లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. ఇందులో బ్లడ్ క్యాన్సర్‌తో పాటు అక్యూట్ మైలోయిడ్ లుకేమియా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. మెట్రో నగరాల్లో 30-40 సంవత్సరాల వయసులోని యువతలో కేసులు ఎక్కువగా ఉ ం టు న్నా యి. క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ ఆశయ్ కర్వే స్పందిస్తూ.. మొత్త బ్లడ్ క్యాన్సర్ కేసుల్లో అక్యూట్ మైలోయిడ్ లుకేమియా కేసులు 10-15 శాతం వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ఓ వైపు క్యాన్సర్ పెరుగుతున్నా ప్రస్తుతం కొత్త అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి రావడం ఉపశమనం కలిగించే విషయమని పేర్కొన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో నిపుణులు ఈ అంశంపై సవివరంగా చర్చించారు. భారత్‌లో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. ఇందులో బ్లడ్ క్యాన్సర్‌తో పాటు అక్యూట్ మైలోయిడ్ లుకేమియా పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. మెట్రో నగరాల్లో 30-40 సంవత్సరాల వయసులోని యువతలో కేసులు ఎక్కువగా ఉంటున్నాయి. క్యాన్సర్ నిపుణుడు డాక్టర్ ఆశయ్ కర్వే స్పందిస్తూ.. మొత్త బ్లడ్ క్యాన్సర్ కేసుల్లో అక్యూట్ మైలోయిడ్ లుకేమియా కేసులు 10-15 శాతం వరకు ఉన్నాయని పేర్కొన్నారు. ఓ వైపు క్యాన్సర్ పెరుగుతున్నా ప్రస్తుతం కొత్త అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి రావడం ఉపశమనం కలిగించే విషయమని పేర్కొన్నారు. ఇటీవల ఓ ప్రైవేటు ఆసుపత్రిలో జరిగిన సమావేశంలో నిపుణులు ఈ అంశంపై సవివరంగా చర్చించారు. సకాలంలో రోగ నిర్ధారణ, మెడిసిన్స్, అవగాహన,సరైన చికిత్సకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అక్యూట్ మైలోయిడ్ లుకేమియా అనేది ఎముక మజ్జలో పుట్టుకువచ్చే ఒక రకమైన బ్లడ్ క్యాన్సర్ అని మెడికల్ ఆంకాలజీ విభాగం డాక్టర్ శ్యామ్ అగర్వాల్ తెలిపారు. దాంతో శరీరంలోని అసాధారణ కణాలు వేగంగా పెరుగుతాయి. ఆరోగ్యకరమైన రక్త కణాలను నిర్జీవంగా మారుస్తాయి. ఫలితంగా ఇన్ఫెక్షన్‌తో పోరాడే, ఆక్సిజన్‌ను అందించే, రక్తస్రావాన్ని నియంత్రించే శరీర సామర్థ్యం తీవ్రంగా ప్రభావితమవుతుంది. అయితే, దీనికి అనేక మందులు అందుబాటులో ఉన్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఐవోసిడెనిబ్, ఐడీహెచ్1 ప్రభావవంతంగా ఉంటుందని, దాంతో పాటు కీమోథెరపీ, టార్గెటెడ్ తెరపీ, ఎముక మజ్జ మార్పిడి వంటి పద్ధతులు కూడా చికిత్స సైతం అందుబాటులో ఉందని చెబుతున్నారు. అక్యూట్ మైలోయిడ్ లుకేమియా ఎముక మజ్జ, రక్తంపై ప్రభావం చూపే ఒక రకమైన క్యాన్సర్. ఇది వేగంగా అభివృద్ధి చెందేరకం. చికిత్స చేయకపోతే ప్రాణాంతకంగా మారుతుంది. ఇది సాధారణంగా 60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు కనిపిస్తుంది. అయితే, ఇటీవల కాలంలో యువకులు, పిల్లలను సైతం ప్రభావితం చేయడం ఆందోళన కలిగిస్తున్నది. అధికంగా జర్వరం, చలి, అసాధారణ రక్తస్రావం, చిగుళ్లు, ముక్కు నుంచి రక్తస్రావం కావడం, సులభంగా గాయాలు అవ్వడం, రాత్రి సమయంలో రాత్రి చెమటలు పట్టం లక్షణాలని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్యాన్సర్‌కు కచ్చితమైన కారణాలు ఇప్పటి వరకు గుర్తించలేకపోయారు. కానీ, జన్యుపరమైన సమస్యలు కూడా కారణం కావొచ్చని చెబుతున్నారు. అక్యూట్ మైలోడ్ లుకేమియా ఎముక మజ్జలో మొదలవుతుంది. ఇక్కడే రక్త కణాలు ఏర్పడే విషయం తెలిసిందే. ఈ క్యాన్సర్ సాధారణ రక్త కణాల ఉత్పత్తిని అడ్డుకుంటుంది. రక్త పరీక్షలు, ఎముక మజ్జ పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తిస్తారు. చికిత్సలో కీమోథెరపీ, ఎముక మజ్జ మార్పిడి చేస్తారు. అయితే, లక్షణాలు కనిపించిన సమయంలో లక్షణాలు కనిపించిన సందర్భంలో నిర్లక్ష్యం చేయొద్దని.. సరైన సమయంలో సకాలంలో సరైన చికిత్స చేస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

# రంపచోడవరంలో బిజెపి అధ్యక్షా, ప్రధాన కార్యదర్శి ఎన్నిక



**అల్లూరి సీతారామరాజు జిల్లా :** రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం రంపచోడవరం మండలంల బీజేపీ అధ్యక్షా, ప్రధాన కార్యదర్శి ఎన్నిక రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం, జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి సంస్థాగత ఎన్నికల జిల్లా ఇంచార్జ్ పుట్ట గంగయ్యల సూచనల మేరకు రంపచోడవరం నియోజక వర్గం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఈ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. బీజేపీ అధ్యక్షునిగా సొళ్ల విశ్వరెడ్డి( చెరువూరు) ప్రధాన కార్యదర్శిగా సవర్ల అబ్బారెడ్డి ( పెదపాడు) ఏక గ్రీవంగా ఎన్నికైనారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్టి లో పెట్టుకుని నూతన కమిటీ ఎన్నిక జరిగిందని భారతీయ జనతా పార్టీ నాయకులు కారం సీతారామన్న దొర (ఢిల్లీబాబు) అన్నారు. బుధవారం నుండి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాధ్యతలు స్వీకరిస్తారని అసెంబ్లీ కన్వీనర్ ఈక బుల్లి కొండల దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణ రెడ్డి తుర్రం బాబురావు, సారపు ప్రతాప్ దొర, గురు ప్రసాద్, చిలక రెడ్డి,కారు లక్ష్మి, మడకమ లక్ష్మన్ దొర, ముత్యాల రెడ్డి, కారం చిన్నబ్బాయి దొర, తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల రైతులకు మెరుగైన నష్టపరిహారం అందిస్తాం

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్ చెరు :** గుమ్మడిదల పరిధిలోని సర్వే నంబర్ 109లో పరిశ్రమల ఏర్పాటు కోసం చేపడు తున్న ప్రభుత్వం చేపడుతున్న భూసేకరణ అంశంలో నష్టపోతు న్న ప్రతి రైతుకి మెరుగైన నష్ట పరిహారం అందించేందుకు కృషి చేస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం భూములు కోల్పోతున్న గుమ్మడిదల రైతులు పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని కలిసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ. టీజీఐఐసి ఆధ్వర్యంలో చేపట్టబోయే పరిశ్రమల పార్కు కోసం చేపడుతున్న భూ సేకరణ అంశంలో న్యాయమైన నష్టపరిహారం అందించేలా ప్రభుత్వంతో చర్చించనున్నట్లు తెలిపారు. భూసేకరణ అంశంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలపై జిల్లా అదనపు కలెక్టర్ మాధురితో ఎమ్మెల్యే జీఎంఆర్ ఫోన్ లో మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం అందించకుండా నష్టపరిహారం అంశంలో తుది నిర్ణయం తీసుకోవద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాన్ని తీసుకుని వెళ్లి, రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించేందుకు కృషి చేయనున్నట్లు ఆమెకు తెలిపారు. అప్పటి వరకు రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, బలవంతంగా సంతకాలు తీసుకోవద్దని సూచించారు. రైతులు సైతం భయాందోళనలకు, అపోహలకు గురికావద్దని కోరారు. రైతులకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, అంజి యాదవ్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**- భారతీనగర్ డివిజన్ పరిధిలో రూ.కోటి 26 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**రామచంద్రాపురం :** నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజీ, మ్యాక్ సొసైటీ కాలనీ,ఇక్రిసాట్ ఫెన్సింగ్ ఏరియాలలో ఒక కోటి 26 లక్షల రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు, వాటర్ డ్రైనేజీ పనులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు బుధవారం స్థానిక కార్పొరేటర్ వి.సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా జిహెచ్ఎంసి పరిధిలోని వార్డుల పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, పృథ్వీరాజ్, ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రసాయన శాస్త్రంలో చింతా శ్రీనివాసరెడ్డికి పీహెచ్ డీ



**పటాన్ చెరు :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి చింతా శ్రీనివాసరెడ్డి డాక్టరేట్ కు అర్హత సాధించారు. RP-HPLC ద్వారా ఫార్మాస్యూటిక్ డోసేజ్ ఫారమ్ ల అభివృద్ధి, ధ్రువీకరణను సూచించే విశ్లేషణాత్మక పద్ధతి స్థిరత్వంబీ QbD టెక్నిక్ ద్వారా దృఢత్వం యొక్క అధ్యయనంచేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం పూర్వ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ కుమార్ కటారి బుధవారం ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాసరెడ్డి అధ్యయనం తక్కువ డోస్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ల కోసం ఖచ్చితమైన, బలమైన, స్థిరత్వాన్ని సూచించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టింది. అంతర్జాతీయ ఐసీహెచ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఫార్మాస్యూటికల్ విశ్లేషణలో ఖచ్చితత్వం, నాణ్యత హామీని పెంపొందించడానికి డాక్టర్ రెడ్డి అధ్యయనం గణనీయంగా దోహదపడుతుంది. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఆయేషా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు పేర్కొన్నారు.

# అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం :** ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అందుతున్న తీరు తెలుసుకునేందుకే ఇంటింటికి పర్యటన. ఎమ్మెల్యే అమిలినేని రైతులకు ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తామని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారునేడు బ్రహ్మసముద్రం మండలం ఎరడికెర గ్రామంలో సుపరి పాలనకు తొలి ఏడాది పూర్తయి నందున తొలి అడుగు ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గురు తిప్పేరుద్ర స్వామి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి





స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రారంభించార. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామంలో ఒక్కో ఇంట్లో నలుగురు చదువు తున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు. పలు కాలనీల్లో పర్యటించి మహిళలు రైతులతో మాట్లాడి వారి సమస్య లు తెలుసుకున్నారు.. తల్లికి వందనం ఎంతమందికి వచ్చింది, పింఛన్లు రాని వారు, నూతన ఇళ్ల కోసం సచివాలయం వెళ్లి దరకాస్తు చేసుకోవాలని, సిబ్బంది కూడా అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి వెళుతుంటే వారు ఎమ్మెల్యే, అధికారులతో కలసి వచ్చారని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.. అధికారులు కూడా ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరిస్తున్నారని తెలిపారు ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు

# నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలి

**ఉపాది హామీ చట్టానికి నిధులు పెంచాలి, పని దినాలు 200 రోజులు పెంచి కూలీ 600 రూపాయలు ఇవ్వాలి**

**ఏలూరు జిల్లా :** లింగపాలెం, (ప్రెస్ న్యూస్ 9 ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ విమర్శించారు. బుధవారం నాడు లింగపాలెం మండలం తాసిల్దార్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీద సెంటర్ వరకు జులై 9 జాతీయ సమ్మెలో భాగంగా సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడు తూ దేశంలో కార్మిక అనుకూల చట్టాలన్నీ రద్దు చేసి నాలుగు కార్మిక కోడ్లు కేంద్రం ప్రవేశపెట్టిందని మండిపడ్డారు. దేశంలోనే అందరికంటే ముందు మోడీ మెప్పు కోసం చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు రంగంలో కార్మికుల రక్తమాంసాలను భుజిం చేలా 10గంటల పనివిధానాన్ని చేపట్టిందన్నారు. పేదల కోసం వచ్చిన ఉపాధి నిధులను కాంట్రాక్టర్లకు, సంపన్నులకు మేలు చేసే సిమెంట్



రోడ్లు, భవనాలకు మళ్ళిస్తుందని దుయ్యబట్టారు. పేదలకు అన్నం పెట్టే ఆహారభద్రకు సున్నం పెట్టి నగదు బదిలీ పథకం ప్రవేశపెట్టాలని చూస్తుందిని విమర్శించారు. నేడు పారిశ్రామిక,వ్యవసాయ రంగాలు రెండింటిని కార్పొరేట్ కంపెనీల హస్తగతం చేయచూస్తుందని విమర్శించారు. సి2050 ప్రకారం పంటల మద్దతు ధరల చట్టం చేయాలని కోరారు. రైతుల, వ్యవసాయకార్మికుల, కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలని ఉపాధి హామీ పథకం 200రోజులకు పెంచి రోజు కూలి 600రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలన్నారు. బలవన్మరణానికి పాల్పడిన రైతాంగానికి తగిన ఎక్స్రేషియా చెల్లించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికుల కనీసవేతనం రూ. 26,000/-లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ రు.20,000/-లు వెంటనే ఇవ్వాలని,విద్యుత్ స్మార్ట్ మీటర్లు ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. సోలార్ పేరుతో అదానీ కోసం బలవంతంగా రైతుల భూములు తీసుకోరాదుని, ప్రజాపంపిణీలో నగదు బదిలీ పెట్టరాదని కోరారు. సెకీ, యాక్సెస్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని. ఇండో అమెరికన్ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ తిరస్కరించాలని నూతన మార్కెట్ పాలసీని రద్దు చేయాలని కోరారు. గిరిజనుల,వృత్తిదారుల హక్కులు కాపాడాలని, నిర్వాసితులకు పునరావసం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రాజశేఖర్ సంఘం నాయకులు బాబురావు జయరాజు సిఐటియు నాయకులు బి జె ఎన్ కుమారి,ఈశ్వరి, ఎస్ కే షరీఫ్, మస్తాన్ నాయకత్వహించగా అంగన్వాడి ఆశ వివో ఏ వ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఏలూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

**ఏలూరు జిల్లా :** ఈ సభకు ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిఐటియు జిల్లా కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి బద్దా వెంకటరావులు అధ్యక్షత వహించారు. ఈ సభ లో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర్రావు, సిఐటియు రాష్ట్ర నాయకులు వి ఉమామహేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధికార ప్రతినిధి యు. వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ సమ్మె జరుగుతుందని తెలిపారు. కార్మికుల మెడకు ఉరితాడు గా మారినటువంటి 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలు అరికట్టాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికు లకు సమగ్ర చట్టం చేయాలని, స్కీం వర్కర్లను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ సభలో ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు తదితర సంఘాల ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్మికుల సమ్మె ర్యాలీలో, ఏఐటీయూసీ కార్మికులు వినూత్న నిరసనను తెలియజేశారు1). పెరిగిన గ్యాస్ ధరలకు నిదర్శనంగా ఏఐటి యుసి కార్యకర్త వరక శ్యామల గ్యాస్ బండ సిలిండర్ ఆకృతిని తన భుజంపై మోస్తూ ర్యాలీలో ముందు బాగాన నడిచారు. 2). బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్ళు లాగా మారాయని తెలియజేస్తూ హమాలీ కార్మికులు మెడకు ఉరితాడు బిగించుకుని వినూత్నంగా నిరసనను తెలియజేశారు. ఈ వినూత్న ప్రదర్శనలు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి. ఏఐటియుసి జిల్లా నాయకులు పి కిషోర్, ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు డి





లక్ష్మణమూర్తి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్రీనివాస మోహన్,జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం నాయకు లు పెచ్చెట్టి శ్రీనివాస్, టౌన్ టొబాకో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పుప్పాల శ్రీనివాస్ ,ఏలూరు పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు అజిత్ కుమార్ ,మహమ్మద్ జానీ, జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి నారాయణరావు , ఆర్టీసీ లైసెన్స్ పోర్టర్స్ యూనియన్ నాయకులు రమణయ్య, ది ఆల్ ట్రేడ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాటూరి శ్రీధర్, గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొట్టేలు పెంటయ్య, ఏపీ చేతి వృత్తిదారుల సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కడుపు కన్నయ్య,రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వంకినేని కిషోర్ కుమార్ , ఏఐటీయూ సీ నాయకులు నూతంగి లక్ష్మణరావు , బి జగన్నాథం , ఎస్ సోమేశ్వరరావు , సురేష్ కుమార్, వి శ్రీనివాస్, బుగ్గల ప్రభాకర్, గొర్లి అప్పారావు , బి నాగేశ్వరరావు, ఎలగాడ శివకుమార్ , పెడారి వంశి , అరిగెల యోహాన్, యేసు రాజు , తదితరులు పాల్గొన్నారు ఈ సార్వత్రిక సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )మద్దతు తెలిపింది సిపిఐ ఏలూరు ఏరియా కార్యదర్శి కామ్రేడ్ ఉప్పులూరి హేమ శంకర్ ఏరియా సహాయ కార్యదర్శి అడగర్ల లక్ష్మి ఇందిర జిల్లా కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ వరక శ్యామల మద్దతు పలికారు ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్మికుల సమ్మె ర్యాలీలో, ఏఐటీయూసీ కార్మికులు వినూత్న నిరసనను తెలియజేశారు. 1). పెరిగిన గ్యాస్ ధరలకు నిదర్శనంగా ఏఐటి యుసి కార్యకర్త వరక శ్యామల గ్యాస్ బండ సిలిండర్ ఆకృతిని తన భుజంపై మోస్తూర్యాలీలో ముందు బాగాన నడిచారు. 2). బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లు కార్మికులకు ఉరితాళ్ళు లాగా మారాయని తెలియజేస్తూ ఇద్దరు హమాలీ కార్మికులు మెడకు ఉరితాడు బిగించుకుని వినూత్నంగాలి నిరసనను తెలియజేశారు. ఈ వినూత్న ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకర్షించాయి.

# మోడీ ఖాబర్ధార్... కదిలింది కార్మికలోకం

**- లేబర్ కోడ్లు రద్దు చేయకపోతే తరిమికొడతాం**
**- కార్మికుల శ్రమను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్**
**- సమ్మెలో కదం తొక్కిన వందలాది మంది కార్మికులు**
**- భారీ ర్యాలీ.. బహిరంగ సభ**
**- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య**

**పటాన్ చెరు :** ఖబర్దార్ మోడీ.. కదిలింది కార్మిక లోకం... కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మిక వర్గాన్ని బానిసలు చేసేలా అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తీరుతామని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య మోదీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పటాన్ చెరు పారిశ్రామికప్రాంతంలో బంద్ సంపూర్ణమయింది. పరిశ్రమ లన్ని మూతపడ్డాయి. కార్మికులంతా ఒకటే నినాదంతో కదం తొక్కారు. ర్యాలీలు సభలలో భారీగా పాల్గొన్నారు. వందశాతం కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనడంతో పారిశ్రామిక ప్రాంతంలో ఉత్పత్తికి బ్రేకులు పడ్డాయి. పెట్టుబడిదారులపై ఒత్తిడి తేవడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచే విధంగా కార్మిక లోకం కదం తొక్కింది. పటాన్ చెరులో భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు అనంతరం రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ... కార్మికులకు అన్యాయం చేస్తూ లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్న మోడి ఖబర్దార్ కార్మిక లోకం దేశవ్యాప్తంగా కదిలింది. సంఘటితమై పోరాటాల్లోకి వచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే వరకు





కార్మిక వర్గ పోరాటాలు ఆగవని స్పష్టం చేశారు. కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులకు ఊడిగం చేసేందుకే ప్రజలు బిజెపికి అధికారం కట్టబెట్టారా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం పొట్టగొట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకురావా లనుకోవడం మోడీ దుర్మార్గమైన చర్య అని ఆయన అభివర్ణించారు. లేబర్ కోడ్లు అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం కట్టు బానిసలుగా మారాల్సి వస్తుందని స్పష్టం చేశారు. కార్మికు లకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కును కాల రయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్మికులు యూని యన్ పెట్టుకోకుండా జీతభత్యాల కోసం, సదుపాయాల కోసం బేరసారాలు ఆడకుండా చేయడం అంటే అది పెట్టుబడుదారుల లాభాలను కాపాడడం తప్ప మరోటి కాదన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక లోకం లేబర్ కోడ్ల రద్దు కోసం సమ్మె చేస్తుంటే ఆర్ఎస్ ఎస్, బిఎంఎస్ లాంటి సంస్థలు మాత్రం కార్మిక సంఘాలు రాజకీయం చేస్తున్నాయని హెద్దేవ చేయడం సిగ్గుగా ఉందన్నారు. కార్మికులు,ప్రజలకు వ్యతిరేకంగా మోదీ ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. కార్మిక వర్గమంతా లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సమ్మె పోరాటం చేస్తుంటే బిఎంఎస్ మాత్రం పాలక వర్గాలకు తొత్తుగా మారి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని స్పష్టం చేశారు. కార్మిక లోకంతో పాటు రైతాంగానికి తీరని అన్యాయం చేస్తూ నల్ల చట్టాలు తెచ్చిన మోడీ మెడలు వంచి పోరాడిన ఫలితంగానే రైతు వ్యతిరేక చట్టాల విషయంలో మోదీ వెనక్కి తగ్గాడని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత సమరశీలంగా పోరాడడం ద్వారా మాత్రమే లేబర్ కోడ్లను రద్దు చేయించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాండురంగారెడ్డి, మాణిక్యం, వాజీద్ అలీ, నాగేశ్వర్ రావు, శ్రీధర్, రామకృష్ణ, హరినాథ్, సోమన్న, సంతోష్, రోషన్, రాంరెడ్డి, మూర్తి, సురేష్, కార్మికులు పాల్గొన్నారు.

# రోడ్డు గుంతలకు ఒకరు బలి



**ఏలూరు జిల్లా :** లింగంపాలెం గ్రామము అను అతను చింతలపూడి వైష్ణవి మెడికల్ షాప్ లో సేల్స్ మేన్ గా పనిచేస్తున్నట్లు, ది 5-వ తేదీన షాప్ క్లోజ్ చేసుకొని లింగంపాలెం తన ఇంటికి మోటార్ సైకిల్ మీద తిరిగి వస్తుండగా రాత్రి 9.30 నిమిషాలకు కి చింతలపూడి ధర్మరాజు గారి పెట్రోల్ బంక్ సమీపంలో ప్రమాదవశాత్తు రోడ్ పై అదుపుతప్పి పడిపోవడం తో తలకు బలమయినా గాయం అవ్వగా చింతలపూడి గవర్నమెంట్ హాస్పిటల్ లో వైద్యము చేయించి మెరుగైన చికిత్సకోసం విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకువచ్చి జాయిన్ చేయగా చికిత్స పొందుతూ 8-7- కి చనిపోవడం జరిగినది.మృతుని తండ్రి అయిన తులిమెలి సత్యనారాయణ, తండ్రి రాఘవులు, వయస్సు 54 సంవత్సరాలు , యాదవ, లింగంపాలెం అను వారు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం చింతలపూడి పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు



**అల్లూరు జిల్లా :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామ చివారిన ఉన్న సత్తెమ్మ తల్లి గుడి వద్ద ఏలేశ్వరం నుండి వై రామవరం వెళ్తున్న బస్సు భారత్ బెంజ్ లారీలు క్రాస్ చేస్తూ ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించ బోయి ప్రక్కదారికి మళ్ళించగా సైడ్ వాగు పొదల్లోకి పోయిన బస్సు అదృష్టం కొలది ఆగినది. ఆ బస్సులో చాలామంది ప్రయాణికులు ఎంతో భయంతో ఉలిక్కిపడ్డారు. ప్రమాదవశాత్తు ఎవరికి ఏమి కాకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రతి ఇంటి నుండి ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు

### సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**కౌతాళం :** సుపరిపాలనలో తొలి -అడుగు ఇంటింటా తెలుగుదేశం కార్యక్ర మములో టి.బి.పి చైర్మన్ టిప్పుసుల్తాన్, మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య కుమారులు సతీష్ నాయుడు సురేష్ నాయుడు.కౌతాళం మండలం తిప్పలదొడ్డి మరియు మల్లనహట్టి గ్రామములో కూటమి ప్రభుత్వం ఆదేశాలు మరియు మంత్రాలయం తెదేపా ఇంచార్జీ వర్యులు రాఘవేంద్ర రెడ్డి పిలుపు మేరకు గ్రామంలో ఇంటింట వెళ్ళడం జరిగినది.ఈ సందర్భంగా గ్రామములో ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారాని ఈ కూటమి సుపరిపాలనలో ప్రతిఒక్కరు సంతోషంగా ఉన్నారని, ఈ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమాలు,గ్రామ అభివృద్ధికి ప్రతి సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఏడాదిలోనే అందిస్తున్న సంక్షేమ లబ్ధిని,అభివృద్ధిని గుర్చి తెలియజేశారు.ప్రజల నుండి ఇలాంటి మంచి స్పందన రావడం మనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈ కార్యక్రమములో యువ నాయకులు మరియు టీబీపీ చైర్మన్ క్లస్టర్ , యూనిట్ ఇంచార్జీలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో తిక్కయ్య,రామలింగ అన్న,మాధవ రెడ్డి,కకమ్ మల్లయ్య, అనుమేష్, అంజి,లక్ష్మణ్,లక్ష్మయ్య,మహాదేవ, చిన్న సిద్దయ్య,నభీ సాబ్,గోపాల్, అల్లయ్య, బసవరాజు,చిన్న లక్ష్మణుడు,ఈశ్వర్, బుడ్డయ్య,మహాదేవ, వెంకటేష్, ఈరన్న,చిరంజీవి,శ్రీధర్, సన్నప్ప ,సురేష్ మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

# దళితుడిపై దాడి చేసి డబ్బులు గుంజుకున్న గౌస్ ను అరెస్టు చేయాలి

### కెవిపియస్ డిమాండ్



**కౌతాళం :** కౌతాలం మండలం కుంటనహాళ్ గ్రామంలో దళితులైన కృష్ణయ్య, గోవర్ధన్ లపై విచక్షణారహితంగా దాడి చేసిన గౌస్ మరియు అతని కుటుంబ సభ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ ఆదోని మండల అధ్యక్ష కార్యదర్శులు మునిస్వామి, బి తిక్కప్ప డిమాండ్ చేశారు. దాడికి గురై ఆదోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణయ్యను బుధవారం కెవిపిఎస్ ప్రతినిధి బృందం పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బతుకుదెరువు కోసం బళ్లారికి వెళ్లి అక్కడే నివాసం ఉంటూ తన తమ్ముడి అవసరం కోసం డబ్బులు ఇచ్చేందుకు కుంటన హాల్ కు వచ్చిన కృష్ణయ్యను దారిలో వెళ్తుండగా అడ్డగించి ఏ ఊరు రా నీది అంటూ కుంటన హాల్ కు చెందిన గౌస్ విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. తన అన్నను ఎందుకు కొట్టారు అని అడిగేందుకు ఇంటి దగ్గరికి వెళ్లిన గోవర్ధన్ ను అడుక్కుతినే నా కొడకా మా ఇంటి దగ్గరికి వచ్చి అడుగుతావా అంటూ గోవర్ధన్ పై కూడా గౌస్ తో పాటు అతని కుటుంబ సభ్యులు కలిసి దాడి చేశారని తెలియజేశారు. ఘటన జరిగి రెండు రోజులైనా ఇప్పటిదాకా కేసు నమోదు చేయకపోవడం దారుణమని, గౌస్ మరియు అతని కుటుంబ సభ్యులపై కేసును నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు లక్ష్మణ్, తాయన్న, వెంకటేష్,నాగప్ప, అయ్యన్న,గర్జప్ప తదితరులు పాల్గొన్నారు

# కిరాణా కొట్టులో సిలిండర్ పేలి సరుకులు దగ్ధం

### బాధితులకు10వేలు సహాయం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



**కుందుర్పి :** శెట్టూరు మండల పరిధిలోని యాటకల్లులో మంగళ వారం రాత్రి పొద్దుపోయాక కిరాణా కొట్టులో సిలిండర్ పేలి ంది. ఈ సంఘటనలో సరుకు దగ్ధమైంది. అయితే ఆ సమయ ంలో కిరాణా కొట్టులో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. బాధితురాలు పోలీసు లకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు యాటకలను గ్రామానికి వెళ్లి సంఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు. బాధితులకు తక్షణ సహాయం కింద 10వేల రూపాయలు అందించారు. డిఎస్పి రవి బాబుకు ఫోన్ చేసి దర్యాప్తు చేయాలని, ఆర్డీవోకు సమాచారం ఇచ్చి బాధితురాలికి ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. సిలిండర్ పేలిన సంఘటనలో సుమారు రెండు లక్షల వరకు నష్టపోయినట్లు బాధితురాలు తెలిపారు.

# వ్యాస మహర్షి జన్మదినం - గురు పూర్ణిమ

### (10 జూలై "గురు పౌర్ణమి" సందర్భంగా)

"మహా గురువు"గా పరిగణించబడుతున్న వ్యాస మహర్షి జన్మ దినం సందర్భంగా హిందూ సమాజం ఘనంగా నిర్వహించుకునే పర్వదినం 10 జూలై 2025 రోజున "గురు పూర్ణిమ" లేదా "వ్యాస పూజ"గా పేరుగాంచింది. "గురువులకే గురువు"గా వ్యాస మహర్షిని గుర్తిస్తారు.అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞాన వెలుగు ల వైపు నడిపించే శక్తి వ్యాస పూర్ణిమకు ఉందని భావిస్తారు. బౌద్ధ పురాణాల ప్రకారం, గౌతమ బుద్ధుడు తన మొదటి ఏడుగురు శిష్యులకు తన తొలి ఉపన్యాసం ఇచ్చిన రోజుగా కూడా బౌద్ధ మతస్థులు గురు పూర్ణిమను జరుపుకోవడం ఆన వాయితీగా వస్తున్నది. ఇదే గురు పౌర్ణమి రోజున సాయిబాబాను కూడా పూజించడం జరుగుతోంది. గురు పూర్ణిమ పర్వదినం రోజున ప్రత్యేక పూజలు చేయడం, పాటలు-శ్లోకాలు పఠనాలు జరపడం, పువ్వులు-బహుమతులు సమర్పించడం, ప్రసాదాలు పంపిణీ చేయడం లాంటి సాంప్రదాయంగా మారింది. భారతీయ సాంప్రదాయాల ప్రకారం,గురువు,విద్యార్థుల మధ్య పవిత్ర బంధాన్ని"గురు-శిష్య పరంపర"గా అభివర్ణిస్తారు.జైన మతస్థులు తమ తొలి శిష్యుడు గౌతమ స్వామికి గురువుగా మారిన భగవాన్ మహావీరుడిని గురు పూర్ణిమ రోజున పూజిస్తారు.

**గురు పూర్ణిమ విశేషాలు:**

నేడు మన విద్యాలయాల్లో నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవం కేవలం అకడమిక్ సంబంధాన్ని కలిగి ఉంటున్నది. గురు పూర్ణిమ మాత్రం ఆధ్యాత్మిక - విద్యాగురువులకు అంకితం చేయబడుతున్నది. "గురు" అనే సంస్కృత పదంలోని 'గు' అనగా "చీకటి" అని, 'రు' అనగా "తొలగించుట "అని అర్థం వస్తుంది. అజ్ఞాన మనే చీకట్లను తొలగిస్తూ జ్ఞానమనే వెలుగులను నింపు మానుభావుడిగా గురువుకు కీర్తి ఉన్నది. హిందూ చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం, ఆషాఢ మాసంలోని పౌర్ణమి రోజున గురు పూర్ణిమ నిర్వహించుకుంటున్నాం. ఈ రోజున "పాద్యపూజ" పేరున గురువుల పాదారాధన చేస్తారు. గురు పూర్ణిమ రోజున తమ జీవితాలకు మార్గ నిర్దేశనం చేసిన గురువులను సత్కరించుకోవడం, వారి ఆశీస్సులు పొందడం జరుగుతుంది. ప్రపంచ మానవాళికి కూడా గురువుగా వ్యాస భగవానుడికి గుర్తిస్తారు. వేద కాలం నాటి సంస్కృతిని నాలుగు వేదాల్లో సంకల్పం చేసిన కారణంగా అతడిని వేద వ్యాసుడు అని కూడా పిలుస్తున్నాం. ఇతిహాసంగా పిలువబడుతున్న మహాబారతాన్ని (భగవద్గీతను కూడా) రచించిన మహా గురువుగా వ్యాస మహర్షికి దేవుడి రూపమని గుర్తిస్తున్నాం. రామలక్ష్మణులు - విశ్వామిత్రుడు, ద్రోణుడు - అర్జునుడు, పరశురాముడు - భీష్ముడు వంటి గురు శిష్యులు మన హిందూ సాంప్రదాయంలో పూజ్యనీయులుగా కనిపిస్తున్నారు.

**వేద వ్యాసుడు:**

మహాభారత ఇతిహాసం, అష్టాదశ పురాణాలు, వేదాంత బ్రహ్మ సూత్రాల రచయితగా వ్యాస మహర్షికి పేరుంది. ద్వాపర యుగం చివరలో పరాశర మహర్షి, సత్యవతిలకు వ్యాసుడు జన్మిస్తాడు. యమునా నది ఒడ్డున ద్వీపంలో జన్మించడంతో ఆయనను ద్వైపాయనుడిగా కూడా పిలుస్తున్నాం. వ్యాసుడు జన్మించిన వెంటనే తల్లి అనుమతి తీసుకొని తపోవనానికి వెళ్ళి "అఖండ తపస్సు"ను ఆచరిస్తూ, వేదాలను అధ్యయనం చేసి, జ్ఞానాన్ని పొందుతాడు. వేదాలను ఋగ్వేదం, సామవేదం, యజుర్వేదం, అధర్వ వేదం అను నాలుగు భాగాలుగా విభజించడంతో వేద వ్యాసుడిగా పిలువబడుతున్నాడు. వైశంపాయనుడిగా కూడా పిలువబడే వ్యాస మహర్షి కృష్ణుడి వలె నల్లటి రంగును కలిగి ఉండడం విశేషం. విష్ణువు పాక్షిక అవతారంగా కూడా వ్యాసుడిని భావిస్తున్నాం. సప్త చిరంజీవుల్లో ఒకడిగా భావించు వ్యాసుడు ఇప్పటికీ జీవించి ఉన్నట్లు భావిస్తారు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ప్రగడవరం మరియు ఉర్లగూడెం గ్రామలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ఏలూరు జిల్లా :** చింతలపూడి మండలం ప్రగడవరం,ఉర్లగూడెం గ్రామం లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగరైతులకి అన్నదాత సుఖీభవ పథకం లో అర్హులు గా ఉండి లిస్ట్ లో పేరు నమోదు కానివారికి గ్రీవెన్స్ పెట్టుకునేవిధానం గురించి క్లుప్తంగా వివరించడం జరి గింద ఈ నెల 13 వ తారీకు వరకుగడువు ఉందని తెలియ చేయడంజరిగిందికౌలు కార్డు నమోదు గురించి,మరియు వారి సమస్యలు అడిగి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది వ్యవ సాయ అనుబంధ పరికరాలు గురించి వాటి సబ్సిడీ గురించి తెలి యచేయడం జరిగిందిప్రకృతి వ్యవసాయం లో మోడల్స్ గురించి, డ్రమ్ సీడర్ తోఅవాలంబించే వ్యవసాయ విధానాలు గురించి తెలియ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో సహాయ వ్యవసా య సంచలకులు.సుబ్బారావు మండల వ్యవసాయది, కారి కోటగి రి మురళి కృష్ణ, సర్పంచ్ యువరాజ్ డి ఎం ఎం టి వర్మ వీఏ ఏ థెర్రిసాఏ ఈ ఓ శివ,పుల్లారావు రైతులు పాల్గొనడం జరిగింది

# చింతల పూడిలో కార్మిక వర్గం భారీ ప్రదర్శన సభ విజయవంతం





**ఏలూరు జిల్లా :**దేశవ్యాప్త కార్మిక సంఘాలు జులై 9వ తేదీన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై, కార్మిక హక్కులు పరిరక్షణకై దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చింతలపూడి మండల కేంద్రంలో కార్మిక వర్గం విధులు బహిష్కరించి పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. సిఐటియు , ఏఐటీయూసీ నాయకత్వంలో కార్మికులు స్థానిక బైపాస్ రోడ్డు నుండి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన జరిపారు. అనంతరం జరిగిన సభకు ఏఐటీయూసీ జిల్లా నాయకులు తుర్లపాటి బాబు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నత్త వెంకటేశ్వరరావు సభలో సమ్మెకు మద్దతు తెలియజేస్తూ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి %లా%.రవిమాట్లాడుతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి యజమానులకు మేలు, కార్మిక వర్గానికి కీడు తలపెట్టిన ప్రభుత్వాలకు ఈరోజు జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక వర్గ సమ్మె పాలకులకు ఒక చెంప పెట్టని కోట్లాదిమంది కార్మిక శ్రామిక వర్గం పాల్గొంటున్న ఈ సమ్మె తో ప్రభుత్వాలు మేల్కొని కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తం మానుకోవాలని పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు దొంత కృష్ణ మాట్లాడుతూ ఈరోజు జరుగుతున్నటు వంటి సమ్మెలో కార్మిక వర్గం తో పాటు దేశవ్యాప్తంగా రైతాంగం కూడా పాల్గొంటుందని కార్మికులతో భుజం భుజం కలిపి రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధరకు ఈరోజు సమ్మెలో పాల్గొంటున్నారని అన్నారు. సిపిఐ మండల నాయకులు షేక్ కాలీషా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ దానికి వంత పడుతున్న రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక చట్టాలకు ఏమాత్రం గౌరవం ఇవ్వట్లేదు అని పోరాడి సాధించుకున్న చట్టాలను పారిశ్రామికవేత్తలు చుట్టాలుగా ఈ ప్రభుత్వాలు మారుస్తున్నాయని కార్మిక వర్గం కళ్ళు తెరిస్తే ప్రభుత్వాలే మటుమావుతాయన్న గతం సంగతి మర్చిపోయి ప్రవర్తిస్తున్నాయని వీరికి రాబోయే రోజులలో తగిన గుణపాఠ చెప్పే పరిస్థితి వస్తుందని అన్నారు. గోద్రెజ్ ఫ్యాక్టరీ యూనియన్ ప్రెసిడెంట్ పి బాలకృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకురాలు గంధం అంజమ్మ,సరోజిని,ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు సిహెచ్. పుణ్యవతి , సరళ, వివోఏ ల సంఘం నాయకురాలు ఆశ,ఆమని,మెప్మా సంఘం నాయకులు కృష్ణవేణి,ఝాన్సీ, మున్సిపల్ రంగనాయకులు అనురాధ,వల్లి, వంశీ, రాజు, లాజరు, సత్యనారాయణ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి విస్తృత సాయి సమావేశం నిర్వహించిన ఆలూరు ఎమ్మెల్యే



**ఆస్పరి :** ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండల కేంద్రంలో వైస్సార్సీపీ పార్టీ విస్తృత స్థాయి సమావేశం పార్టీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బాబు షూట్యూటీ మోసం గ్యారెంటి కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైనా ఆలూరుబివైస్సార్సీపీ ఎమ్మెల్యే బిబుసినేబివీరుపాక్షి మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి లిచంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ లిక్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూడవచ్చు అన్నారు, చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి నెరవేర్చలేద న్నారు, మన జగనన్న ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తని రాబోయే రోజుల్లో గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారన్నారు, అలాగే నేను కూడా నాయకులకు కార్యకర్తలకు పూర్తిగా ఎవరు ఊరు వాళ్ళకె వర్కు ఇస్తామన్నారు, మీరు మాత్రం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యక్రమలను కష్టపడి చేయాలన్నారు, అలాగే రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరు కష్టపడి పనిచేయాలన్నారు.

తల్లికి వందనం పథకాన్ని 15 వేలు రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పుడేమో కేవలం 13వేలు మాత్రమే ఇచ్చాడు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు, చంద్రబాబు నాయుడు గారు రైతులను నట్టేట ముంచుతున్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ సొసైటీ చైర్మెన్, ఆలూరు నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీర్ అభిమానులు పాల్గొన్నారు

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం ఉద్యోగ, కార్మిక సంఘాలు




**ఆదోని :**ఆదోని పట్టణంలో సార్వత్రిక సమ్మె సందర్భంగా కార్మిక ఉద్యోగుల భారీ ర్యాలీ స్థానిక మంగళ ఆంజనేయస్వామి గుడి నుండి ఎమ్మిగనూరు టర్నింగ్ మీదుగా గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది, ఏ ఉద్యోగ కార్మికుల ర్యాలీ సభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ ఉపాధ్యక్షుల పి ఈరన్న,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే అజయ్ బాబు ,ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి ఎంకప్ప, అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటమ్మ అంగన్వాడి నాయకురాలు జానకి, ఉద్యోగ సంఘాలు ఎల్ఐసి కార్యదర్శి ప్రకాష్, బ్యాంకు ఉద్యోగు ల సంఘం కార్యదర్శి నాగరాజు, ఆశా వర్కర్ యూనియన్ నాయకులు రాజేశ్వరి,,. లత. వీరు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలు కావస్తున్న మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ లేబర్ చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లాగా మార్చిందని దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు, గతంలో ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 8 విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానానికి అమలు చేయ డానికి రాష్ట్ర ప్రభుత్వాలు కోలుకుంటున్నాయని వీటిని కార్మిక ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అలాగే స్కీం వర్కర్లైన అంగన్వాడీ ఆశ , మున్సిపాలిటీ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అప్పటివరకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి బ్యాంకింగ్ రైల్వే తదితర సంస్థలను ప్రవేట్ వారి నుండి ప్రజా సంస్థలను కాపాడాలని అన్నారు, హమాలీ ఆటో భవనం తదితర రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు, ఈరోజు జరుగు దేశ వ్యాప్తంగా ఉద్యోగ కార్మికుల సమ్మె పాల్గొని హక్కుల ను రక్షించుకోవాలని, ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిఐటి యు అధ్యక్ష కార్యదర్శులు, పిఎస్ గోపాల్ తిప్పన్న రామాంజనేయులు వీరారెడ్డి లింగన్న లక్ష్మన్న వెంకటేశులు, వీరేష్ వెంకటేష్ ఏఐటి యుసి అధ్యక్ష కార్యదర్శులు భీమేష్ బి ఎంకన్న వీరేష్ హుస్సేనీ షేక్షావలి ఐఎఫ్టి యు నాయకులు మల్లికార్జున మన్నెమ్మ నారాయణ తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు

# లార్డ్స్ టెస్ట్ నుంచి తెలుగబ్బాయ్ ఔట్.



శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఎడ్జ్‌బాస్టన్‌లో బలమైన పునరాగమనం చేసింది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన మ్యాచ్‌లో, భారత్ ఆతిథ్య జట్టును 336 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన తర్వాత, సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు సిరీస్‌లోని మూడవ మ్యాచ్ జూలై 10 నుంచి లార్డ్స్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలవడం ద్వారా భారత జట్టు ఇంగ్లాండ్ పై ఒత్తిడి తీసుకురావాలనుకుంటోంది. ఇలాంటి పరిస్థితిలో, ఆడే 11 మంది భారత్ ఏ జట్టును ఫీల్డింగ్ చేస్తుందో అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఈ సమయంలో, నితీష్ కుమార్ రెడ్డిని ప్లేయింగ్ 11 నుంచి పక్కన పెట్టవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. కోచ్ గౌతమ్ గంభీర్ తన అభిమాన శిష్యుడిని నితీష్ స్థానంలో ఫైనల్ ఎలెవన్ జట్టులోకి తీసుకురావచ్చు. ఇప్పుడు ఈ ఆటగాడు ఎవరో తెలుసుకుందాం..?మూడో మ్యాచ్‌లో ప్లేయింగ్ 11లో గౌతమ్ గంభీర్ కీలక మార్పులు..లార్డ్స్ క్రికెట్ మైదానంలో జరగనున్న ఇండియా %జం% ఇంగ్లాండ్ మూడో మ్యాచ్ కోసం టీం ఇండియా ప్లేయింగ్ 11 గురించి మాట్లాడుకుంటే, ప్రస్తుతానికి బ్యాటింగ్‌లో ఎటువంటి మార్పు లేదు. యశస్వి జైస్వాల్ నుంచి కేఎల్ రాహుల్, శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్ వరకు అందరూ బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉన్నారు.అయితే, కోచ్ గౌతమ్ గంభీర్‌కు కరుణ్ నాయర్ విషయంలో సందిగ్ధత ఉండవచ్చు. మొదటి రెండు మ్యాచ్‌లలో నాలుగు ఇన్నింగ్స్ లలో అతను విఫలమయ్యాడు. అయితే, మూడో టెస్ట్‌లోనూ కరుణ్‌పై కరుణ చూపించే అవకాశం ఉంది.నితీష్ కుమార్ రెడ్డి ఔట్.. శార్దూల్ ఠాకూర్ ఇన్..మార్పుల గురించి మాట్లాడుకుంటే, గౌతమ్ గంభీర్ మూడవ మ్యాచ్‌లో నితీష్ కుమార్ రెడ్డిని పక్కన పెట్టవచ్చు. ఎందుకంటే రెండవ మ్యాచ్‌లో అతని ప్రదర్శన అంత బాగా లేదు. ఆ మ్యాచ్‌లో, రెండు ఇన్నింగ్స్‌లలో అతని బ్యాట్ నుంచి కేవలం 2 పరుగులు మాత్రమే వచ్చాయి.ఇది కాకుండా, అతను మొదటి ఇన్నింగ్స్‌లో 6 ఓవర్లు బౌలింగ్ చేశాడు. కానీ, అతనికి ఎటువంటి వికెట్ లభించలేదు. మూడవ మ్యాచ్‌లో అతన్ని తొలగించడానికి ఇదే కారణం. ప్రధాన కోచ్ అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్‌ను తీసుకోవచ్చు. అతను మొదటి మ్యాచ్ ఆడాడు. ఈ సమయంలో, అతను 2 వికెట్లు తీసుకున్నాడు.ప్రసిద్ధ్ కృష్ణ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా రీఎంట్రీ..నితీష్ కుమార్ రెడ్డి కాకుండా , గౌతమ్ గంభీర్ మూడవ మ్యాచ్ నుంచి ప్రసిద్ధ్ కృష్ణను మినహాయించవచ్చు. ఎందుకంటే ప్రసిద్ధ్ చాలా ఖరీదైన బౌలర్ అని నిరూపించుకున్నాడు. జస్ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌లో తిరిగి రాబోతున్నాడు. కాబట్టి కృష్ణను తొలగించవచ్చు. మొదటి మ్యాచ్ ఆడిన తర్వాత, బుమ్రాకు రెండవ మ్యాచ్‌లో విశ్రాంతి ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ, అతను మూడవ మ్యాచ్‌లో తిరిగి వస్తాడు.ఇంగ్లాండ్ తో జరిగే మూడో మ్యాచ్ కు భారత జట్టు ప్రాబబుల్ ప్లేయింగ్-11: యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్, శుభ్‌మాన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, శార్దుల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

# ఆ విషయంలో బుమ్రా కంటే సిరాజే బెటర్

## లార్డ్స్?లో ఎడ్జ్‌బాస్టన్ మ్యాజిక్ రిపీట్ అవుతుందా



భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్‌లో మూడో మ్యాచ్ జూలై 10 నుంచి లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనుంది. మొదటి టెస్ట్‌ను ఇంగ్లాండ్ గెలుచుకోగా, రెండో టెస్ట్‌లో భారత్ ఎడ్జ్‌బాస్టన్‌లో అద్భుత విజయం సాధించి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. దీంతో భారత్, ఇంగ్లాండ్ మధ్య టెస్ట్ సిరీస్ ఉత్కంఠగా మారింది. ఈ నేపథ్యంలో జస్ ప్రీత్ బుమ్రా లార్డ్స్ టెస్ట్‌కు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో రీ ఎంట్రీ ఇవ్వడం ఖాయం. ఈ చారిత్రాత్మక మైదానంలో బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఎలా ఆడారు, గత రికార్డులు ఏం చెబుతున్నాయో తెలుసుకుందాం.లార్డ్స్‌లో జస్ ప్రీత్ బుమ్రా రికార్డు జస్ ప్రీత్ బుమ్రా ఇప్పటివరకు లార్డ్స్‌లో కేవలం ఒకే ఒక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 3 వికెట్లు మాత్రమే తీశాడు. ఈ మైదానంలో బూమ్రా బౌలింగ్ సగటు 37.33. ఇది అంత చెత్త రికార్డు కాకపోయినా, ఇదే మైదానంలో తన తోటి పేసర్ మహ్మద్ సిరాజ్ రికార్డు ముందు బుమ్రా ప్రదర్శన వెనుకబడిపోయిందని చెప్పొచ్చు.లార్డ్స్‌లో మహ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శన మహ్మద్ సిరాజ్ కూడా లార్డ్స్‌లో ఒకే ఒక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. కానీ అతని ప్రదర్శన చాలా మెరుగ్గా ఉంది. సిరాజ్ ఆ మ్యాచ్‌లో 8 వికెట్లు పడగొట్టాడు. అతని సగటు 15.75. ఈ మైదానంలో అతడు 32 పరుగులు ఇచ్చి 4వికెట్లు తీసి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా సిరాజ్ అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. అక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లు తీసి మొత్తం 7 వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ మ్యాచ్‌లో సిరాజ్ ఒక కీలక ఆటగాడిగా మారనున్నాడు.ఆశాకిరణంగా ఆకాష్ దీప్ ఆకాష్ దీప్ కూడా లార్డ్స్ టెస్ట్‌లో ఆడతాడని అంచనా. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతడు అద్భుతంగా బౌలింగ్ చేసి, 10 వికెట్లు తీశాడు. దీంతో భారత్ ఘన విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని మ్యాచ్-విన్నింగ్ ప్రదర్శనను బట్టి చూస్తే, అతన్ని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తప్పించేందుకు అవకాశం లేదు. ఆకాష్ దీప్ ఎడ్జ్‌బాస్టన్ మ్యాజిక్‌ను లార్డ్స్‌లో కూడా రిపీట్ చేస్తాడా లేదా అని అభిమానులు, ఎదురు చూస్తున్నారు.

# అనుష్కాతో కలిసి వింబుల్డన్ మ్యాచ్‌ను

## తిలకించిన కోహ్లీ ఆ కోర్టులోనే అవ్నీత్ కౌర్



లండన్: క్రికెటర్ విరాట్ కోహ్లీ(అనుష్కా శర్మ.. ఇద్దరు కలిసి ఇటీవల వింబుల్డన్ మ్యాచ్ వీక్షించారు. ప్రస్తుతం జరుగుతున్న ఆ టోర్నవె ంట్‌లో.. అలెక్స్ డీ మినార్‌తో జోకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను చూసేందుకు ఆ జంట వెళ్లింది. స్టాండ్స్‌లో అనుష్కా శర్మ, కోహ్లీ కూర్చున్న ఫోటో ఒకటి రిలీజైంది. అయితే అదే మ్యాచ్‌ల ను నటి అవ్నీత్ కౌర్ కూడా తిలకించింది. ఆమె తన ఇన్‌స్టా స్టోరీస్‌లో వింబుల్డన్ ఫోటోలను పోస్టు చేసింది. దీంతో ఇంటర్నెట్‌లో ట్రోలర్స్ చెలరేగిపోతున్నారు. అలెక్స్‌ను ఓడించిన జోకోవిచ్ ఈజీగా క్వార్టర్స్‌కు వెళ్లాడనని, కానీ అసలైన మ్యాచ్ మాత్రం స్టాండ్స్‌లో జరుగుతున్నట్లు కొందరు కామెంట్ చేశారు. ప్రేక్షకుల గ్యాలరీ నుంచి మ్యాచ్‌ను తిలకిస్తున్నట్లు రిలీజైన ఫోటోలో అనుష్కా కాస్త సీరియస్‌గా ఉంది.ఇటీవల అవ్నీత్ కౌర్ ఇన్‌స్టా ఫోటోకు లైక్ కొట్టిన విరాట్ కోహ్లీ ఇరకాటంలో పడ్డ విషయం తెలిసిందే. మే నెలలో ఈ ఘటన చోటుచేసుకున్నది. సోషల్ మీడియాలో అది రచ్చగా మారింది. తొలుత అవ్నీత్ కౌర్ ఫోటోను లైక్ చేసిన కోహ్లీ, ఆ తర్వాత అన్‌లైక్ చేశాడు. తానేమీ లైక్ కొట్టలేదని, అది అల్గరిం ిమ్ తప్పిదమని తప్పి ంచుకున్నాడు. వింబుల్డన్ సెంర కోర్టులో జరిగిన మ్యాచ్ గురించి మాత్రం ఇంటర్నెట్ యూజర్లు కొత్త కామెంట్లు చేశారు. అనుకోకుండా జరిగిందే కావొచ్చు కానీ, ఈ ట్విస్ట్ ఎవరూ ఊహించలేదన్నారు. వింబుల్డన్ మ్యాచ్ చూసిన అవ్నీత్ కౌర్ ఫోటో బయటకు రాగానే నెటిజన్లు మీమ్స్‌తో రెచ్చిపోయారు. ఇది అల్గరిథమ్ తప్పిదమేనా అని రాసుకున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## సెన్సెక్స్ 176 పాయింట్లు డౌన్



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ 25,500 పాయింట్ల దిగువకు చేరింది. గ్లోబల్ మార్కెట్‌లోని మిశ్రమ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లు ఉదయం నష్టాల్లో ప్రారంభమయ్యాయి. పొద్దంతా మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరి సెషన్‌లో అమ్మకాలతో మార్కెట్లు మరింత పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 83,625.89 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 83,382.28 పాయింట్ల కనిష్టాన్ని చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 83,781.36 పాయింట్లకు చేరింది. చివరకు 176.43 పాయింట్లు తగ్గి 83,536.08 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 46.40 పాయింట్లు తగ్గి.. 25,476.10 వద్ద ముగిసింది.ట్రేడింగ్‌లో దాదాపు 1,973 షేర్లు లాభపడగా.. 1,888 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టాటా స్టీల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అపోలో హాస్పిటల్స్, టెక్ మహీంద్రా ఉన్నాయి. అయితే, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌యూఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, కోల్ ఇండియా లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్ సూచీలు ఒక్కొక్కటి 1.4 శాతం.. మీడియా, ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్ 0.5 శాతం, ఎఫ్ఎంసీజీచివరకు 176.43 పాయింట్లు, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.3నుంచి 0.8 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది.

# భారత్‌లో అందుబాటులోకి గూగుల్ ఏఐ మోడ్




ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఏ సమాచారం కావాలన్నా.. 'గూగుల్ సెర్చ్' ఓపెన్ చేయాల్సిందే! ప్రపంచవ్యాప్తంగా దాదాపు 90 శాతం మందికి ఇదే పెద్దదిక్కు. ప్రతిరోజూ 850 కోట్ల శోధనలను ప్రాసెస్ చేస్తుంది. యూజర్లు అడిగిన సమాచారాన్ని.. సంబంధిత వెబ్‌లింక్‌లను వెతికి ఇస్తుంది. అయితే, చాట్‌జీపీటీ రాకతో గూగుల్ కూడా 'ఏఐ' వైపు అడుగులు వేసింది. తన సెర్చ్ ఇంజిన్‌కు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను అనుసంధానం చేసింది.ఇప్పటికే అమెరికాలో విడుదలై విజయవంతంగా సేవలు అందిస్తున్న 'గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్' ఇప్పుడు భారత్ లోనూ అందుబాటులోకి వచ్చింది. ఎలాంటి సైన్‌అప్స్ చేయకుండానే డైరెక్ట్‌గా మొబైల్, వెబ్ వెర్షన్లలో ఏఐ ఆధారిత శోధనలు చేసుకోవచ్చు. ఇప్పటివరకు గూగుల్‌లో ఏదైనా వెతికితే.. అందుకు సంబంధించిన వెబ్‌లింక్‌లు మాత్రమే వచ్చేవి. కొన్ని సంక్లిష్టమైన ప్రశ్నలకు జవాబులు దొరికేవి కాదు. కానీ, ఈ సరికొత్త ఏఐ మోడ్ టూల్‌తో.. ఎలాంటి ప్రశ్నకైనా ఇట్టే అందిస్తున్న 'గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్' ఇప్పుడు సమాధానం దొరుకుతుంది.వినియోగదారుల మనసులో ఏమున్నా.. గూగుల్‌ను నేరుగా అడగొచ్చు. వాటికి గూగుల్ ఏఐ టూల్ 'జెమిని' సహాయంతో సమాధానాన్ని అందిస్తుంది. అందుకే, ఈ గూగుల్ సెర్చ్ ఏఐ మోడ్‌ను 'జెమిని 2.5' వెర్షన్‌గా చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇంగ్లీషులో మాత్రమే అందుబాటులో ఉంది. త్వరలోనే తెలుగుతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ సేవలు అందించనున్నది

# డబ్బులే డబ్బులు ఇందులో ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు రూ.82 వేల లాభం



ప్రతినెలా పొందే వేతం పొందే ఉద్యోగులు ప్రతి నెల కొంత డబ్బు ఆదా చేస్తే ఎన్నో అవసరాలు తీరుతాయి. అలాగే డబ్బును కూడబెట్టుకునేందుకు రకరకాల ఇన్వెస్ట్‌మెంట్లు చేస్తుంటారు. కొందరల ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తుంటారు. మరికొందరు మంచి రిటర్న్స్ అందించే సేఫ్ ఆప్షన్స్ కోసం వెతుకుతు ంటారు. ఇలాంటి వారికి పోస్టాఫీస్ ద్వారా ప్రభుత్వం అందించే సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ అద్భుతమైన ఆప్షన్ అనే చెప్పాలి. ఎలాంటి రిస్క్ లేకుండా మీ పెట్టుబడికి గ్యారంటీ ఇచ్చే స్కీమ్‌లు ఉంటాయి. ఐదేళ్ల పాటు ఈ పథకంలో పెట్టుబడి పెడితే, రూ. 82,000 కంటే ఎక్కువ వడ్డీ సంపాదించవచ్చు.సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌అనేది భారతదేశంలోని సీనియర్ సిటిజన్ల కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన ప్రత్యేక పథకం. ఇందులో ఒకేసారి లంప్ సమ్ అమౌంట్ ఇన్వెస్ట్ చేయాలి. లంప్‌సమ్ అమౌంట్ అంటే ఒకేసారి పెద్ద మొత్తంలో చెల్లించే డబ్బు. ఇది సాధారణంగా ఒకేసారి పెట్టుబడి పెట్టే మొత్తాన్ని సూచిస్తుంది. సంవత్సరానికి 8.2% వడ్డీ రేటు అందిస్తుంది. వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తారు. యాన్యువల్లీ కాలిక్యులేట్ చేస్తారు. ఇది స్థిరమైన ఇన్‌కమ్ సోర్స్‌గా మారుతుంది. పెట్టుబడికి గ్యారంట ఇందులో ఇన్వెస్ట్ చేయాలంటే మీ సమీపంలో ఉన్న పోస్టాఫీసు వద్దకు వెళ్లి అకౌంట్‌ను తీసుకోవచ్చు. మీరు సింగిల్ లేదా పార్ట్‌నర్‌తో జాయింట్ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు.

# బ్యాంకు ఖాతాలో బ్యాలెన్స్ లేదా



రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 2022లో విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. యూపీఐ వినియోగదారులు తమ రూపే క్రెడిట్ కార్డులను ఖాతాకు లింక్ చేసుకుని లావాదేవీలు జరపొచ్చు. వారి పొదుపు ఖాతాలో డబ్బులు లేని సమయంలో రూపే క్రెడిట్ కార్డులో మొత్తాన్ని యూపీఐ లావాదేవీలకు ఉపయోగించుకోవచ్చు. దీని వల్ల వారి అవసరాలు తీరడంతో పాటు క్యాష్ బ్యాక్ లు, బహుమతులు కూడా లభిస్తాయి. ప్రస్తుతం వివిధ బ్యాంకులు కూడా తమ ఖాతాదారులను ఆకట్టుకునేందుకు యూపీఐ లావాదేవీలు జరుపుకొనే క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టాయి. వీటి వినియోగంపై కస్టమర్లకు 3 నుంచి 5 శాతం క్యాష్ బ్యాక్ కూడా అందిస్తున్నాయి .బ్యాంకు ఖాతాకు బదులుగా యూపీఐ క్రెడిట్ కార్డును ఉపయోగించి కస్టమర్లు అన్ని రకాల లావాదేవీలు చేసుకోవచ్చు. అయితే వీటిపై కొన్ని నిబంధనలు విధించారు. కస్టమర్ టు మర్చంట్ (సీ2ఎం) లావాదేవీలకు మాత్రమే యూపీఐ క్రెడిట్ కార్డు ఉపయోగపడుతుంది. అంటే ఏదైనా వస్తువులు కొనుగోలు చేసినప్పుడు, హోటళ్లలో బిల్లు కట్టినప్పుడు వాడుకోవచ్చు. రోడ్డు పక్కన ఉండే బండి వద్ద అరటి పండ్లు కొనుగోలు చేసినా, ఫైవ్ స్టార్ హోటల్లో డిన్నర్ చేసినా డబ్బులను మాత్రం యూపీఐ ద్వారా చిటికెలో చెల్లించవచ్చు. మీకు స్మార్ట్ ఫోన్ తోపాటు, మీ పొదుపు ఖాతాలో డబ్బులు ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. అయితే కొందరికి పొదుపు ఖాతాలో డబ్బులు ఉండవు, వారి వద్ద క్రెడిట్ కార్డు మాత్రమే ఉంటుంది. మరి ఆ సమయంలో క్రెడిట్ కార్డు ద్వారా యూపీఐ లావాదేవీలు చేసే వీలుంటుందా, నిబంధనలు ఏమి చెబుతున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.అంటే వ్యాపారులతో జరిపే లావాదేవీలకు మాత్రమే వీలుంటుంది. అలాగే పీర్ టు పీర్ (పీ2పీ) బదిలీలకు ఈ కార్డు ద్వారా లావాదేవీలు జరగవు. అంటే కుటుంబ సభ్యులు, స్నేహితులకు డబ్బులు బదిలీ చేయడానికి అంగీకరించదు. యజమానికి ఇంటి అద్దెను చెల్లించడానికి కూడా వీలుండదు.యూపీఐ క్రెడిట్ కార్డు ద్వారా ఒక వ్యాపారికి డబ్బులు చెల్లిస్తున్నప్పుడు, అతడి క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే మన ఫోన్ లో క్రెడిట్ కార్డు ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఓకే చేస్తే చెల్లింపు పూర్తవుతుంది. అదే సమయంలో స్నేహితులకు డబ్బులు బదిలీ చేస్తే మాత్రం ఆ ఆప్షన్ కనిపించదు. అలాగే సీ2సీ చెల్లింపులకు యూపీఐ రివార్డులు వర్తిస్తాయి.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిర్మాతగా నాని నెక్ట్స్ సినిమా ఏంటిఇండస్ట్రీలో జోరుగా చర్చ

నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా కూడా దూసుకుపోతున్నాడు నాని. నాని నిర్మించిన ప్రతీ సినిమా ఒక ప్రత్యేకతను కలిగి ఉండడం తో నిర్మాతగా ఆయన తీసే సినిమాలపై కూడా ప్రేక్షకులలో ఆసక్తి నెలకొంది. ఇటీవల 'కోర్ట్' మరియు 'హిట్ 3' వంటి సినిమాలతో నిర్మాతగా నాని భారీ విజయాలు అందుకు న్నాడు. ముఖ్యంగా హిట్ ఫ్రాంఛైజీ తన ప్రొడక్ష న్ హౌస్ నుంచే కొనసాగుతుండటం గమ నార్హం. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధించాయి. అయితే ఈ ఫేజ్‌లో నటుడిగా కన్నా నిర్మాతగా నాని ఎక్కువ సక్సెస్‌లో ఉన్నాడన్నది పరిశ్రమలో చర్చనీ యాంశంగా మారింది.నాని సినిమా ఎంపికలో తన టేస్ట్‌కి తగిన కథలనే సెలెక్ట్ చేస్తాడు. కథను నిర్మాతగా కాకుండా, ఒక సాధారణ ప్రేక్షకుడిగా వినడం వల్లే అతడి జడ్జ్‌మెంట్ నూరుకి నూరుపాళ్లు సక్సెస్ అవుతుంది. 'అ!' సినిమాతో నిర్మాతగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన నాని, తాజాగా హిట్ సినిమాతో తన స్థాయిని పెంచుకున్నాడు. నాని ..శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో చిరంజీవితో ఓ భారీ సినిమాను ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమవుతు న్నాడు. ఇది అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఇండస్ట్రీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ నడుస్తుంది..అయితే ఈ ప్రాజెక్టు కన్నా ముందు ఒక చిన్న బడ్జెట్ సినిమా కూడా నాని నిర్మాణంలో రాబోతున్నట్టు సమాచారం. అయితే, దాని వివరాలు ఇంకా బయటకు రాలేదు.నటుడిగా నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తున్నాడు. తర్వాత సుజీత్ డైరెక్షన్‌లో మరో భారీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. నాని నిర్మాతగా తీసే ప్రతి ప్రాజెక్ట్‌కి తన మార్క్ టచ్ ఇవ్వడం, కాస్టింగ్ నుంచి క్రూ సెలెక్షన్ వరకు ప్రతీ స్టెప్‌లోను తగు జాగ్రత్తలు తీసుకో



వడం వల్లే ఆయన నిర్మాణంలో వస్తున్న సిని మాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మిగ తా నిర్మాతల మాదిరిగా కాకుండా కంటెంట్‌కు ప్రాధాన్యత ఇచ్చే విధంగా నాని ముందడుగు వేస్తుండటంతో, దర్శకులు, రచయితలు కూడా ఆయనతో పని చేయాలని ఆసక్తిగా ఉన్నారు. మొత్తానికి, నాని సినిమాల్లో నటించడమే కాకుండా నిర్మాతగా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటూ, మెగాస్టార్ లాం టిస్టార్‌తో సినిమా చేయగల స్థాయికి ఎదిగాడు.


# 'ఓ భామ అయ్యో రామ' బ్లాక్‌బస్టర్ విజయం సాధించాలి: రాకింగ్ స్టార్ మంచు మనోజ్



హైదరాబాద్: విభిన్న కథాంశాలతో దూసుకుపోతున్న యువ నటుడు సుహాస్ కథానాయకుడిగా తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ' చిత్రం జూలై 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మలయాళ చిత్రం 'జో'తో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ సినిమాతో తెలుగులో కథానా యికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకత్వంలో వీ ఆర్ట్స్ బ్యానర్‌పై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన చిత్ర ప్రీరిలీజ్ వేడుకకు రాకింగ్ స్టార్ మంచు మనోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలో మంచు మనోజ్ 'బిగ్ టికెట్'ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ, "సుహాస్ నాకు సోదరుడు లాంటివాడు. ఎప్పుడూ చిరునవ్వుతో, పాజిటివ్‌గా ఉంటాడు. ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా హీరోగా ఎదిగిన సుహాస్ ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. నేను ఒక నెపో కిడ్‌గా చెబుతున్నాను, సినీ పరిశ్రమలో నెపో కిడ్స్ అయినా కూడా కష్టపడాల్సిందే. కష్టపడితేనే విజయం దక్కుతుంది. యూట్యూబ్ నుంచి హీరోగా ఎదిగిన సుహాస్ జర్నీ ఎంతో ఇన్‌స్పిరేషన్. తమిళంలో విజయ్ సేతుపతిలా తెలుగులో సుహాస్ కూడా అలాంటి స్టారే. అన్ని రకాల సినిమాలను చేస్తాడు. ఇండస్ట్రీలో సక్సెస్ కావడం కష్టమే, కానీ కష్టపడితే విజయం సాధిస్తాం. ఈ సినిమా విజయం సాధించి నిర్మాతలకు, దర్శకుడికి బ్రేక్ ఇవ్వాలి. మంచి టీమ్‌తో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ కావాలి" అని ఆకాంక్షించారు.హీరో సుహాస్ మాట్లాడుతూ, "ఈ సినిమా కోసం టీమ్ అంతా ఎంతో కష్టపడ్డారు. అందరూ ఈ సినిమా చూసిన తర్వాత మాళవిక ప్రేమలో పడిపోతారు. అలీ, అనిత, పృథ్వీ లాంటి సీనియర్ ఆర్టిస్ట్‌లతో నటించడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రతి అబ్బాయి సక్సెస్‌ఫుల్ లైఫ్‌లో తల్లి, భార్యలు ఇద్దరూ ఎంతో కీలకంగా ఉంటారు. ఈ పాత్రలకు సంబంధించిన ఎమోషన్స్ ఈ చిత్రంలో అందరి హృదయాలను హత్తుకుంటాయి. అందరి సపోర్ట్‌తో మంచి సినిమాలు చేస్తున్నాను. త్వరలో నా కెరీర్‌కు సంబంధించిన మరిన్ని బిగ్ న్యూస్ తెలియజేస్తాను" అన్నారు.నిర్మాత హరీష్ నల్లా మాట్లాడుతూ, "స్నేహితుడు ప్రదీప్ సహకా రంతో సుహాస్‌తో మా జర్నీ ప్రారంభమైంది. సుహాస్ కథ ఓకే చెప్పగానే సినిమా హిట్ అనుకున్నాను. మణికందన్ ఫోటోగ్రఫీ విజువల్స్ ఈ సినిమాలో ఎంతో రిచ్‌గా ఉంటాయి. బ్రహ్మ కదలి వేసిన సెట్స్ చూస్తు ంటే నాకే ఆశ్చర్యమేసింది. ఇంత తక్కువ ఖర్చుతో ఇలాంటి సెట్స్ వేశాడా అనిపించింది. రథన్ సంగీతం ఈ సినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. ఈ సినిమాకు మా టీమ్ మల్టీటాస్కులు చేశారు. దర్శకుడు మంచి టీమ్‌ను సెట్ చేసుకున్నాడు. అందువల్లే ఈ రోజు మంచి అవుట్‌పుట్ వచ్చింది. రామ్‌కు దర్శకుడిగా మంచి భవిష్యత్ ఉంటుందిదర్శ కుడు మంచి టీమ్‌ను సెట్ చేసుకున్నాడు.. సినిమా చూశాను. కొత్త దర్శకుడిలా కాకుండా ఎంతో అనుభవం ఉన్న దర్శకుడిలా చేశాడు. ఈ చిత్రంలో సుహాస్ పర్ఫార్మెన్స్ మరో రేంజ్‌లో ఉంటుంది" అని ప్రశంసించారు.దర్శకుడు రామ్ గోధల మాట్లాడుతూ, "నేను దర్శకుడిగా మారడానికి కారణం హీరో సుహాస్, ఆ తరువాత నిర్మాత హరీష్. వాళ్లిద్దరికీ నా ధన్యవాదాలు. ఈ సినిమా తర్వాత మా హీరోయిన్ స్టార్ హీరోయిన్‌గా మారిపోతుంది. ఆమె అభినయం ఈ చిత్రంలో అందరూ చూస్తారు. ఈ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన హరీష్ శంకర్, మారుతిల సహకారం మరువలేనిది. ఈ సినిమా లైఫ్‌టైమ్ మెమరీ. ఈ సినిమా చేయడానికి కారణం సుహాస్. ఆయన కోసం ఎన్నో కథలు రాస్తాను. ఎన్నో సినిమాలు తీయాలని ఉంది. స్వయం కృషితో ఎదిగిన హీరో సుహాస్‌కు తెలుగులోనే కాదు అన్ని భాషల్లోనూ మంచి పేరుంది. ఈ సినిమాలో సుహాస్ ఆల్‌రౌండర్ ప్రతిభ చూపాడు. ఓ మంచి సినిమాను సపోర్ట్ చేసిన అందరికీ నా కృతజ్ఞతలు" అన్నారు.కమెడియన్ అలీ మాట్లాడుతూ, "సుహాస్‌కు మామయ్య పాత్రలో నటించాను. సుహాస్‌ను చూస్తుంటే ఓ కారణంతో మా అందరికీ దూరమైన నా మేనల్లుడు గుర్తొచ్చాడు. ఈ సినిమాలో లవ్ సీన్స్ ఎంతో ఎమోషనల్‌గా ఉంటాయి. ఈ సినిమా టీమ్ అంతా లవ్ మ్యారేజే చేసుకున్నారు. మాళవిక సినిమాలో ఎంతో క్యూట్‌గా ఉంది. ఈమెను చూస్తుంటే కెరీర్ మొదట్లో అనుష్కలా ఉంది. తప్పకుండా అనుష్కలా మంచి హీరోయిన్‌గా ఎదుగుతుంది. ఈ సినిమాలో నటించిన అందరికీ ఆల్ ద బెస్ట్" అన్నారు.ఈ సమావేశంలో చిత్రలహరి బ్యానర్ అధినేత, ఈ చిత్రం కో ప్రొడ్యూసర్ ప్రదీప్ తాళ్ళపు రెడ్డి, హీరోయిన్ మాళవిక, నటుడు శ్రీనాథ్, దర్శకుడు విజయ్ కనకమేడల, రామ్ జగదీష్, సంజనా రెడ్డి, సంగీత దర్శకుడు రథన్, రచయిత బీవీఎస్ రవి, మరో రచయిత డార్లింగ్ స్వామి, నటులు మెయిన్, సాత్విక్, కెమెరామెన్ మణికందన్, గీత రచయితలు రామ్ గోసాల, శ్రీ హర్ష ఈమని తదితరులు పాల్గొన్నారు

# సిద్దు జొన్నలగడ డీజే టిల్లుసినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోగా మారాడు.

ఈ సినిమా ఇచ్చిన ఏ రేంజ్ లో హిట్ అయ్యింది అంటే.. అంతకుముందు సెకండ్ హీరోగా నటించిన సిద్దు.. హీరోగా తప్ప ఇంకే పాత్రలో కూడా కనిపించను అనేంతలా మార్చింది. ఇక ఈ సినిమా తరువాత టిల్లు స్క్వేర్ తో మరో మంచి విజయాన్ని అందుకున్న సిద్దు.. ఆ తరువాత అలాంటి హిట్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నాడు. టిల్లు స్క్వేర్ తరువాత వచ్చిన జాక్.. భారీ పరాజయాన్ని చవిచూసింది.ఇక ఎలాగైనా ఈసారి సిద్దు మంచి విజయం అందుకోవడం కోసంకష్టపడు తున్నాడు . ప్రస్తుతం సిద్దు చేతిలో తెలుసు కదా అనే సినిమా ఉంది. ప్రముఖ కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన డైరెక్టర్ గా ఎంట్రీ ఇస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా ఇంకా రిలీజ్ కాకముందే సిద్దు మరో సినిమాను పట్టాలెక్కించాడు. ఎప్పటినుంచో సిద్దు జొన్నలగడ్డ సితార ఎంటర్ టైన్మెంట్స్ లో ఒక సినిమా చేస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెల్సిందే. ఇక ఎట్టకేలకు ఆ చిత్రాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.కృష్ణ అండ్ హిజ్ లీల, బబుల్ గమ్ సినిమాలతో సుపరిచితుడు అయిన డైరెక్టర్ రవికాంత్ పేరుపు దర్శకత్వంలో సిద్దు నటిస్తున్న కొత్త చిత్రం




బ్యాడాస్. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ తో పాటు టైటిల్ ను కూడా మేకర్స్ రిలీజ్ చేశారు. ' మీరు ఇప్పటివరకు హీరోలను చూసి ఉంటారు. విలన్స్ ను చూసి ఉంటారు. కానీ, ఈసారి వారిని మించి చూస్తారు. ఈసారి కనికరం లేకుండా ఫైర్ సెట్ చేయడానికి సిద్ధమయ్యాడు' అంటూ రాసుకొచ్చారు. ఇక పోస్టర్ లో సిద్దు.. టైటిల్ కి యాప్ట్ గా బ్యాడాస్ లానే కనిపించాడు. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ గా మారింది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. మరి ఈ సినిమాతో సిద్దు ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.

# ఆగస్ట్ నుండి మహాభారత్ పనులు


ప్రస్తుతం ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మైథలాజికల్ సినిమాల పట్ల ఆసక్తి గణనీయంగా పెరిగింది. 'రామాయణం', 'కార్తికేయ', 'ఆదిపురుష్' వంటి సినిమాలకి వచ్చిన స్పందన చూస్తే, ప్రేక్షకులు తిరిగి పౌరాణిక చిత్రాలవైపు ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. తాజాగా ఈ ట్రెండ్‌ను ఫాలో అవుతూ, బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అమీర్ ఖాన్ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహాభారతం' ను అధికారికంగా ప్రకటించారు. ఆంగ్ల పత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్ ఖాన్ మాట్లాడుతూ, "ఒకే సినిమాతో మహాభారతం వంటి లోతైన కథను చూపడం సాధ్యం కాదు. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను సిరీస్ రూపంలో రూపొందించబోతున్నాం. ఆగస్టు నుంచి పనులు ప్రారంభిస్తాం, అని తెలిపారు.ఈ కథను చెప్పడం ఎంతో క్లిష్టమైందని, కానీ తనకిది జీవితకాల లక్ష్యమని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్‌లో అమీర్ ఖాన్ శ్రీకృష్ణుడు లేదా అర్జునుడిగా కనిపిస్తారా? అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "ఈ ప్రాజెక్ట్‌లో స్టార్ నటులు ఎవ్వరూ ఉండరు. పాత్రలే నిజమైన హీరోలు. పూర్తిగా కొత్త నటులతోనే సినిమా రూపొందుతుంది," అని స్పష్టం చేశారు. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, అమీర్ చేసే ప్రయోగాలకు ఇది నిదర్శనం. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే సినీ వర్గాల్లో



హాట్ టాపిక్‌గా మారింది. మహాభారతం సిరీస్‌ను కనీసం ఐదు భాగాలుగా తెరకెక్కించే ప్లాన్ ఉందని, ప్రతి భాగానికి సుమారు రూ.1,000 కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నట్లు సమాచారంమొత్తం ప్రాజెక్ట్‌కు రూ.5,000 కోట్లకు పైగా ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్ట్ కోసం అమీర్ ఖాన్ తన 'అమీర్ ఖాన్ ప్రొడక్షన్స్' తో పాటు, అంతర్జాతీయ స్టూడియోలు కూడా భాగస్వాములవుతాయని సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ స్క్రిప్టింగ్ పనులు చాలా కాలంగా జరుగుతున్నాయి. ప్రముఖ రచయితలు, టెక్నికల్ టీమ్స్ ఈ కథను ఆధునికీకరించేందుకు శ్రమిస్తున్నారు. పాత్రల డెప్త్, ఇతిహాస విలువలను కాపాడుతూ.. సాంకేతికంగా అత్యున్నత స్థాయిలో సినిమా ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ భారత సినిమా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక అమీర్ ఖాన్ చివరిగా 'సితారే జమీన్ పర్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ చిత్రంకి మంచి స్పందన లభించింది. రూ.200 కోట్ల క్లబ్ దిశగా అడుగులు వేస్తోంది.

# ఫోన్‌కి బాగా అలవాటు పడ్డా.

టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇటీవల సినిమాల కన్నా తన పర్సనల్ విషయాలతో ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. సోషల్ మీడియాలో పలు ఆసక్తికర పోస్ట్‌లు పెడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. రీసెంట్‌గా రాజ్‌తో సన్నిహితంగా ఉన్న పిక్స్ షేర్ చేసి హాట్ టాపిక్ అయింది .కొంత కాలంగా ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారాలు జరుగుతున్న సమయంలో సమంత షేర్ చేస్తున్న పిక్స్ మరిన్ని అనుమానాలు కలిగిస్తున్నాయి. ఇక ఇదిలా ఉంటే సమంత ఇటీవల తన ఆరోగ్యం, వ్యక్తిగత మార్పుల గురించి ఓ స్పెషల్ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.టేక్ 20 హెల్త్ అనే వేదికపై జరిగిన "బయోహ్యాకింగ్ చిట్ చాట్"లో భాగంగా ఆమె తన గతంలో ఎదుర్కొన్న మానసిక, శారీరక సమస్యలు, వాటిని ఎలా అధిగమించిందన్న విషయాలను అందరితో పంచుకున్నారు. సమంత వెల్లడించిన వివరాల ప్రకారం, ఓ సమయంలో తాను ఫోన్‌కు బాగా అలవాటుపడ్డానని, అది తనపై తీవ్ర ప్రభావం చూపిందని అన్నారు. ఫోన్ లేకుండా ఉండలేనంతగా అడిక్ట్ అయ్యాను. ఒక టాక్సిక్ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లే ఫీలయ్యాను అని పేర్కొన్నారు. ఆ అలవాటు నుంచి బయటపడేందుకు తాను 'డిజిటల్ డిటాక్స్' చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు.ఫోన్, సోషల్ మీడియా, ఇతరులతో టచ్ లేకుండా మూడు రోజుల పాటు పూర్తిగా ఒంటరిగా



ఉన్నాను. ఆ టైం లో నన్ను నేను రీసెట్ చేసుకున్నాను అని సమంత వివరించారు. అలా కొన్నిరోజులపాటు చేశాక ఎంతో మారాను అంటూ చెప్పుకొచ్చింది సమంత. ఆరోగ్య సమస్యల వలన కొంతకాలం సినిమాలకు విరామం ఇచ్చిన సమంత, ఇప్పుడు తిరిగి సినిమాల్లో అడుగుపెట్టడమే కాకుండా నిర్మాతగా, వ్యాపార రంగాల్లో కూడా రాణిస్తున్నారు. సమంత నిర్మాణంలో వచ్చిన శు భం అనే చిత్రం ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక సమంత ప్రస్తుతం మా ఇంటి బంగారం అనే సినిమాతో పాటు రక్త బ్రహ్మాండ్ అనే వెబ్ సిరీస్ చేస్తుంది.

# పాక్ నటి అనుమానాస్పద మృతి



పాకిస్థాన్‌కు చెందిన నటి , మోడల్ హుమైరా అస్గర్ అలీ అనుమానాస్పద స్థితిలో మరణించారు. ప్రస్తుతం ఆమె వయసు 30 ఏళ్లు. కరాచీ లోని తన ఫ్లాట్‌లో శవమై కనిపించారు.పాకిస్థాన్ మీడియా కథనాల ప్రకారం.. కరాచీలోని డిఫెన్స్ ఏరియాలో అస్గర్ గత కొన్ని సంవత్సరాలుగా ఒంటరిగానే నివసిస్తోంది. గత మూడు వారాలుగా ఆమె స్థానికులకు కనిపించలేదు. గత రాత్రి నటి ఫ్లాట్ నుంచి దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు డోర్ కొట్టగా.. సమాధానం లేదు. దీంతో లోపలికి వెళ్లి చూడగా.. నటి శవమై కనిపించింది. పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అమె మృతిపై ఎలాంటి అనుమానాలూ లేవని, సహజ మరణం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, అస్గర్ అలీ రియాలిటీ టీవీ సిరీస్ తమాషా ఘర్, జలైబీ చిత్రంలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861